PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 82 | విజయవాడ, గురువారం 24 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 24 October 2024 | Rs

హిందూత్వ శక్తుల అరాచకం

- యుపిలోని బహ్రైచ్‌లో గాడితప్పిన శాంతి భద్రత
- ముస్లిములే లక్ష్యంగా కాషాయమూకల దాడులు
- ఇళ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పు, ధ్వంసం

7

సెమీస్‌కు యువ భారత్

- చివరి లీగ్‌లో ఒమన్‌పై ఘన విజయం
- ఎమర్జింగ్ ఆసియాకప్

6

దీపావళి నుంచి ఉచిత సిలిండర్లు

- 48 గంటల్లో సబ్సిడీ మొత్తం జమ
- విశాఖ శారదా పీఠానికి కేటాయించిన భూములు రద్దు
- ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై పిడియాక్ట్
- క్యాబినెట్ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపావళి నుండి రాష్ట్రంలో అమలులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ పథకం అమలుకు ఆమోదముద్ర వేసింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, పౌరసరఫరాలు, మైనింగ్, హోమ్ శాఖ మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత మీడియాకు వివరించారు. సూపర్ సిక్స్‌లో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు ఈ పథకాన్ని వర్తింపచేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్ సిలిండర్‌ను డెలివరీ చేసుకున్న 24 నుండి 48 గంటల్లో సబ్సిడీ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్‌ను ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఏప్రిల్ -జూలై మధ్య మొదటిసిలిండర్, ఆగస్టు- నవంబర్ మధ్య మధ్య రెండో సిలిండర్, డిసెంబరు- మార్చి మధ్య మూడో సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం 2021 నుంచి సంబంధిత వెబ్ పోర్టల్‌ను నిలిపి వేసిందన్నారు. పాత జిఒలన్నింటినీ https//apgazettw.cgg.gov.in లో ఉంచుతామన్నారు.

క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎండోమెంట్స్ ఆలయాల ఆదాయం రూ.20కోట్ల కంటే అధికంగా ఉన్న చోట్లో ఇద్దరు బోర్డు సభ్యులను అదనంగా నియమించడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

విశాఖపట్టణం జిల్లా పెందుర్తిలోని శ్రీ శారదాపీఠానికి సర్వే నెబర్లు 102,102/2, 103లోని ప్రభుత్వ భూమి 15 ఎకరాలను కేటాయిస్తూ గత ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలన్న నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గత ప్రభుత్వం జారీ చేసిన జిఒ ఎంఎస్ నెంబరు 343 రెవెన్యూ (అసైన్ -ఎల్) డిపార్ట్‌మెంట్ 29.11.2021,జీఓ ఎంఎస్ నెంబరు 64, రెవెన్యూ (అసైన్-ఎల్) డిపార్టుమెంట్ 08.02.2022, జీఓఎంఎస్‌నెంబరు 46 రెవెన్యూ (భూములు-1) డిపార్టుమెంట్ 06.02.2024లను మంత్రి మండలి రద్దు చేసింది. ఇదే పీఠానికి టిటిడిలో కేటాయించిన భూములను దుర్వినియోగం చేస్తూ వాణిజ్యపరంగా ఉపయోగించుకుంటున్న విషయంపై కూడా మంత్రి మండలిలో చర్చ జరిగింది. ఇసుకను ఎవరైనా అక్రమంగా రవాణా చేసినా ,బ్లాక్‌లో అమ్మకాలు చేసినా అటువంటి వారిపైన పిడి యాక్ట్ పెట్టాలని నిర్ణయించినట్లు మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. విశాఖ, అనకాపల్లి, తిరుపతి, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో ఇసుక తవ్వకాలు చేయడానికి వనరులు లేవన్నారు. ఇసుక కార్యకలాపాలు జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డివ్ఎస్‌సి) పర్యవేక్షిస్తుందని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మరికొన్ని నిర్ణయాలు

- మంగళగిరి ఏరియా ఆస్పత్రిని 30 పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంపు. 73 అదనపు పోస్టుల మంజూరు.
- వరి సేకరణకోసం రు.1800 కోట్ల రుణం పొందడానికి ఎపి పౌరసరఫరాల కార్పొరేషన్‌కు ప్రభుత్వ పూచీ
- విశాఖలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ సీట్లు 25 నుండి 100కు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి ఆమోదం

వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

7

లోయలో పడిన ఆర్‌టిసి బస్సు

- 25 మందికి గాయాలు

3

నష్టాల బాటలో 'ఇటుక పరిశ్రమ'

- ఇసుక కొరతతో నిలిచిన నిర్మాణాలు
- పనుల్లేక కార్మికులు విలవిల



ద్వైపాక్షిక సహకారం బలోపేతం

- మోడీ, జిన్‌పింగ్ అంగీకారం
- బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతల భేటీ

కజాన్: అభివృద్ధికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కోవడంలో, అలాగే కమ్యూకినకేషన్స్ రంగంలో వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని భారత్, చైనా నేతలిరువురూ అంగీకరించారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ బుధవారం నాడిక్కడ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జనాభా పరంగా ప్రపంచంలో రెండు అతి పెద్ద దేశాలైన భారత్, చైనాల మధ్య సంబంధాల మెరుగుదల సరిహద్దుల్లో ఉద్రిక్తతలను తగ్గించడమే కాదు, ప్రపంచ శాంతికి కూడా దోహదపడుతుందన్నారు. ప్రపంచ జనాభాలో ఈ రెండు దేశాలు 34 శాతం దాకా వాటా కలిగి ఉన్నాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు సంబంధించి నాలుగున్నరేళ్లగా ప్రతిష్టంభనను తొలగించి 2020 మే నెలకు ముందున్న స్థితిని పునరుద్ధరిస్తూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. తమ రెండు ఇరుగుపొరుగు దేశాల మధ్య సామరస్యపూర్వక, సుస్థిర సంబంధాలు ఈ ప్రాంతానికి, అలాగే ప్రపంచ శాంతికి చాలా అవసరమన్నారు. ఇరు దేశాల మధ్య విభేదాలను సరైన రీతిలో పరిష్కరించుకోవడానికి కృషి చేస్తూనే కమ్యూనికేషన్, సహకార బంధాన్ని మరింత బలోపేతం గావించడంపై దృష్టి పెట్టాలని జిన్‌పింగ్ మోడీని కోరారు. 2019 తరువాత ఈ ఇరువురి నేతల మధ్య ద్వైపాక్షిక భేటీ జరగడం ఇదే మొదటిసారి. చివరి సారి చెన్నైలో ఇండియా-చైనా ఇష్టాగోష్టి సమ్మిట్ జరిగింది. మొదటి ఇష్టాగోష్టి సమ్మిట్ చైనాలోని వుహాన్‌లో 2018 ఏప్రిల్‌లో జరిగింది.

చర్చలు, దౌత్యానికే భారత్ ఓటు!

- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ

7

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో విఆర్‌ఎస్ విరమించుకోండి

సిపిఎం కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్టీల్‌ప్లాంట్‌లో సర్వే పేరుతో ఉద్యోగులకు యాజమాన్యం విఆర్ఎస్. ఇచ్చి సాగనంపడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విఆర్ఎస్ స్కీమ్ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులందరూ విఆర్ఎస్ స్కీమ్‌ను పూర్తిగా వ్యతిరేకించాలని, కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ట్రాప్‌లో పడకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల పోరాట ఫలితంగా రెండో బ్లాస్ట్ ఫర్నేస్ తెరుస్తున్న సమయంలో ఈ చర్య ఉత్పత్తిని దెబ్బకొడుతుందని ఆయన పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి తగ్గించి నష్టాల్లోకి నెట్టాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. మూడేళ్ల నుంచి ఉత్పత్తి తగ్గించిందని పేర్కొన్నారు. రెండేళ్లుగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో నష్టాలు భారీగా పెరుగుతున్నాయని, ఉత్పత్తి తగ్గించడమే దీనికి ప్రధాన కారణమని వివరించారు. ఉత్పత్తి పెంచడం ద్వారా నష్టాలను పూడ్చుడానికి మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపడం ద్వారా ఉత్పత్తి ఎలా పెంచుతా రని ప్రశ్నించారు. ఐదేళ్ల నుంచి రిటైర్డ్ అయిన పర్మినెంట్ ఉద్యోగులు, ఆఫీసర్లు ఐదు వేలకు పైగా ఉన్నారని, ప్రతి సంవత్సరం జరగాల్సిన రిక్రూట్ మెంట్ జరగడం లేదని తెలిపారు. పైగా విఆర్ఎస్‌తో బలవంతంగా కార్మికులను బయటకు నెట్టడం దారణమైన చర్యని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీకరించే చర్యల్లో భాగంగానే విఆర్ఎస్‌ను ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నదని స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. సెయిల్‌లో విలీనంచేసే ప్రయత్నాలు చేయకుండా మరోవైపున విఆర్ఎస్‌ను ప్రవేశపెట్టడాన్ని కార్మికులు ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. విఆర్ఎస్ చర్యలను విరమింపచేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని కోరారు.

ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్‌గా అనూరాధ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) ఛైర్‌పర్సన్‌గా రిటైర్డు ఐపిఎస్ అధికారి ఎఆర్ అనూరాధను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎపిపిఎస్‌సి ఛైర్మన్‌గా నియమితులైన గౌతం సవాంగ్ ఈ ఏడాది జులై నాలుగున రాజీనామా చేశారు. అప్పటి నుండి ఛైర్మన్ పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టులో అనూరాధను నియమించారు. 1987 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన అనూరాధ డిజి విజిలెన్స్‌గా బాధ్యతలు నిర్వహించారు. సమర్ధవంతమైన అధికారిగా అనూరాధకు పేరుంది. ఆమె భర్త సురేంద్రబాబు కూడా డిజి స్థాయిలో బాధ్యతలు నిర్వహించారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంవిఎ నాయకులు

ఎంవిఎ భాగస్వాముల మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

- మూడు ప్రధాన పార్టీలకు ఎనభై అయిదేసి సీట్లు
- వివాదాస్పద 33 సీట్లపై మరో విడత చర్చలు

ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిలో భాగస్వాముల మధ్య సీట్ల సర్దుబాటు ఒప్పందం కుదిరింది. పొత్తులో భాగంగా కూటమిలోని మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌సిపి) ఒక్కొక్కటి 85 సీట్లలో పోటీ చేయనున్నాయి.వివాదాస్పదమైన 33 స్థానాలపై పంచాయితీ తేలకపోవడంతో వీటిపై మరోసారి కూర్చోవాలని ఆ పార్టీలు నిర్ణయించాయి. మొదట కాంగ్రెస్, శివసేన (యుబిటి) చెరో వంద సీట్ల చొప్పున పోటీ చేస్తామని భీష్మించుక్కూర్చోవడంతో పలు దఫాల చర్చల అనంతరం మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటి ఎనభై అయిదేసి స్థానాలకు పోటీ చేయడానికి అంగీకారం కుదిరింది. అసెంబ్లీలోని మొత్తం 288 సీట్లకు గాను 255 సీట్లపై సర్దుబాటు కుదిరింది. నామినేషన్ల దాఖలుకు గడువు ఇంకా వారం రోజుల వ్యవధి మాత్రమే మిగిలి మిగతా 7లో

నీటి కాలుష్యం వల్లే డయేరియా డ్రైనేజీల్లో పైపులైన్లు

- భౌగోళిక, పర్యావరణ రీత్యా వ్యాధి వ్యాప్తికి విజయనగరం జిల్లా అనుకూలం
- నిపుణుల కమిటీ నివేదిక

6

డయేరియా లక్షణాలతో విద్యార్థి మృతి

- మరో పది మంది ఆస్పత్రి పాలు

2

యువతకు ఉపాధి కల్పిస్తాం

- గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

నష్టపరిహారంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై వరద బాధితుల ఆగ్రహం

ప్రజాశక్తి- వన్‌టౌన్ (విజయవాడ)

వరదలు వచ్చి 53 రోజులు గడిచినా నేటికీ తమకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సహాయం అందలేదని ఆగ్రహిస్తూ వరద బాధితులు బుధవారం ఆందోళనకు దిగారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యాలయాల చుట్టూ తిప్పుతూ సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వహిస్తుండడం తగదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టాలని అధికారులను నిలదీశారు. విచారణ జరపకుండా కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. తమ సమస్యలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఆవరణలో బైఠాయించారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్క బాధితుడికీ సహాయం అందించాలని, తక్షణమే విచారణ జరపాలని, రీ ఎన్యుమరేషన్ చేయాలని, ఇంటికి రూ.50 వేలు, ఆటోకు రూ.25 వేలు, మోటారు సైకిల్‌కు రూ.10 వేలకు సహాయం పెంచాలని వినతిపత్రంలో బాధితులు కోరారు. వ్యాపారులకు నష్టానికనుగుణంగా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్లు, నాలుగు చక్రాల ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నందున వాటి యజమానులకు సహాయం అందించాలని విన్నవించారు. చిరు వ్యాపారులకు హామీ ఇచ్చిన విధంగా ఆదుకోవాలని, రుణాలు ఇవ్వాలని కోరారు. వరద ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపటాలని, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల పునర్నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు నెలల కరెంటు ఛార్జీలు, సంవత్సరం ఇంటి పన్నులు, మంచినీటి ఛార్జీలు, కళాశాలలు, పాఠశాలల్లో ఫీజులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ మిగతా 2లో

విజయవాడ తహశీల్దారు కార్యాలయం ముట్టడి

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ తహశీల్దారు కార్యాలయం ముట్టడిలో దరఖాస్తులను ప్రదర్శిస్తున్న వరద బాధితులు

సిఆర్‌జెడ్ నిర్మాణాలు చట్ట వ్యతిరేకం

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ-భీమునిపట్నం బీచ్ వద్ద కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) రూల్స్‌కు వ్యతిరేకంగా నిర్మాణాలు చేయడం చట్ట వ్యతిరేకమని మరోసారి హైకోర్టు స్పష్టం చేసింది. అలాంటి నిర్మాణాలు చేసిన వాళ్ల చర్యలకు అర్హులేనని వ్యాఖ్యానించింది. ఏం చర్యలు తీసుకునేదీ వివరించాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)ని ఆదేశించింది. రెండు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది. భీమునిపట్నం బీచ్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ నిర్మించారంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వేసిన పిల్ తరపున సీనియర్ న్యాయవాది కెఎస్ మూర్తి వాదించారు. విచారణ 2 వారాలకు వాయిదా పడింది.

క్షీణించిన శాంతిభద్రతలు

- నిందితులను కాపాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం : జగన్
- అఘాయిత్యాలకు బలైన యువతి, విద్యార్థిని కుటుంబాలకు పరామర్శ

సహన భౌతికకాయాన్ని పరిశీలిస్తున్న జగన్

ప్రజాశక్తి- గుంటూరు, బద్వేలు (వైఎస్ఆర్ జిల్లా)

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలే ఇందుకు ఉదాహరణలని తెలిపారు. అత్యాచార, ఉన్మాద ఘటనల్లో నిందితులుగా పలువురు టిడిపి నాయకులు ఉన్నారని, వారిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రౌడీ షీటర్ దాడిలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి మధిర సహన మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆస్పత్రి మార్చురీలో సహన భౌతికకాయాన్ని పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి వైసిపి తరపున రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేల్ పట్టణంలో ఓ ఉన్మాది పెట్రోల్ పోసి తగలబెట్టడంతో విద్యార్థిని దస్తగిరమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. మీడియాతో జగన్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 77 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయని, ఏడుగురు హత్యగావించబడ్డారని, ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. యువతిపై దాడికి పాల్పడిన నవీన్... చంద్రబాబుతో, స్థానిక ఎంపి పెమ్మసానితో దిగిన ఫొటోలను మీడియాకు చూపించారు.

వైఎస్ఆర్ జిల్లా బద్వేలులో విద్యార్థిని హత్య జరిగిన ఐదు రోజులకుగానీ సాయం మిగతా 2లో

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వెల్దుర్తి (పల్నాడు జిల్లా)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. వెల్దుర్తికి చెందిన పల్లపోలు వేణుగోపాల్‌రెడ్డి (65) తనకున్న ఎకరం పొలంతోపాటు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని ఐదేళ్లగా మిర్చి పంటను సాగు చేస్తున్నారు. పంట సాగు నిమిత్తం సుమారు రూ.20 లక్షల వరకు అప్పు చేశారు. ఏటా నష్టాలు వస్తుండడంతో అప్పులపాలయ్యారు. దీంతో, మనస్తాపం చెంది పొలంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డికి భార్య, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

నీటి కుంటలో పడి ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

ప్రమాదవశాత్తూ నీటి కుంటలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో బుధవారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు కోటికలపూడి గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా (17), షేక్ కాలేషా (15) తమ కుటుంబాలకు చెందిన గేదెలను మేత కోసం గ్రామ సమీపంలోని పొలాల్లోకి తోలుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో నీళ్ల తాగేందుకు గేదెలు ఇటుక బట్టీల కోసం తవ్విన కుంటలోకి దిగాయి. ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో అబ్దుల్లా, కాలేషా నీటిలో ఉన్న గేదెలను తరలించే ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ కుంటలో పడిపోయారు. ఈ ఇద్దరూ సాయంత్రమైనా ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల్లో వెతకగా నీటి కుంటలో యువకుల మృతదేహాలను గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ట్రైనింగ్ ఇవ్వకుండానే వోల్వో బస్సులకు డ్రైవర్లు

- ఆర్‌టిసి అధికారులపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

వోల్వో, ఇతర అత్యాధునిక బస్సు డ్రైవర్లకు శిక్షణ ఇవ్వకపోవడంపై ఎపిఎస్‌ఆర్‌టిసి అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రైవర్లకు తగిన శిక్షణ ఇవ్వకుండానే ఆ బస్సులను నడిపేందుకు ఎలా అనుమతినిస్తారని ఆర్‌టిసి యాజమాన్యాన్ని నిలదీసింది. అగ్రిమెంట్‌లో శిక్షణ తప్పనిసరి కూడా ఉందని, దీనిని ఎందుకు అమలు చేయడం లేదో వివరణ ఇవ్వాలని ఆర్‌టిసిని ఆదేశించింది. తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకావాలని ఆర్‌టిసి ఎమ్‌డిని ఆదేశించింది. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్‌టిసి ఎమ్‌డి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, వోల్వో అండ్ ఐషర్ గ్రూప్ సిఇఒలు కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు జారీ చేస్తూ, చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వోల్వో, ఇతర అత్యాధునిక బస్సులను నడిపేందుకు సుశిక్షితులైన డ్రైవర్లను నియమించేలా ఆర్‌టిసికి ఉత్తర్వులు జారీ చేయాలంటూ ప్రకాశం జిల్లా, పేర్నమిట్టకు చెందిన మేడికొండ జార్జ్ వేసిన పిల్‌పై విచారణను నవంబరు 6కు వాయిదా వేసింది.

క్షీణించిన శాంతిభద్రతలు

(మొదటిపేజీ తరువాయి)

చేయడానికి ప్రభుత్వం ముందుకు రాలేదని జగన్ విమర్శించారు. పరామర్శించేందుకు తాను వస్తున్నానని తెలిసి విద్యార్థిని కుటుంబంతో చంద్రబాబు ఫోన్లో మాట్లాడి జిల్లా కలెక్టర్‌తో తక్షణ సాయాన్ని అందజేశారే కానీ, నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందే ఎందుకు సాయం చేయలేదని ప్రశ్నించారు. నిందితునికి ప్రత్యేక కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చి శ్రీకాకుళంలో ఇద్దరు బాలికలపై అత్యాచారం చేశారని, ఈ ఘాతుకానికి పాల్పడింది టిడిపికి చెందిన వారేనని ఆరోపించారు. పిఠాపురంలో టిడిపి నాయకుడు 16 ఏళ్ల బాలికకు మత్తుమందు ఇచ్చి ఆటోలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడని ఆరోపించారు. డిప్యూటీ సిఎం బాధితులను కనీసం పరామర్శించలేదన్నారు. కుప్పగొండుపాలెంలో 9వ తరగతి చదువుతున్న బాలికపై టిడిపి నాయకుడు సురేష్ అత్యాచారం చేశాడని ఆరోపించారు. బాధితులకు/బాధితుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వరద బాధితుల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వరద బాధితుల సహాయంలో ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొంతన లేకుండా ఉందన్నారు. ప్రతి ఒక్క బాధితుడికీ సహాయం అందిస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. వేలాదిమంది సహాయం అందక పలుసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా కనీసం విచారించే నాధుడే లేడని, బాధితులను ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు దొంగల్లా చూడడం శోచనీయమని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే రీ ఎన్యుమరేషన్ చేయాలని, వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా విచారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

- ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం తీర్మానం

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళిత, గిరిజన, బలహీనవర్గాల అన్యాక్రాంతమైన 13 లక్షల ఎకరాల భూములు వారికే దక్కాలంటే గత ప్రభుత్వం తీసుకొచ్చిన అసైన్డ్ భూముల సవరణ చట్టాలను రద్దు చేయాలని ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో 'భూ సమస్యలు-భూ చట్టాల అమలు-ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పేదలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, ఇందుకు సంబంధించిన చట్టాల గురించి పలు తీర్మానాలను ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఉమ్మడి సంఘాల తరపున 12 తీర్మానాలను ప్రవేశపెట్టగా, అన్ని సంఘాల ప్రతినిధులు తమ ఆమోదాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భూ సమస్య చాలా తీవ్రత కలిగిందని, ఇప్పటి వరకూ వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 58 లక్షల ఎకరాలు భూములను దళిత, గిరిజన, బలహీన తరగతుల వారికి పంపిణీ చేయగా, వీటిలో 13 లక్షల ఎకరాలు చట్టాల్లోని లోపాలను అడ్డుపెట్టుకుని పెద్దలు కబ్జా చేశారన్నారు. 1977లో తీసుకొచ్చిన అసైన్డ్ చట్టానికి వైసిపి ప్రభుత్వం సవరణలు చేసి, ధరలు అధికంగా ఉన్న చుక్కల భూములను ఫ్రీ హోల్డ్ చేసి పెద్దయెత్తును పేదల భూములను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేసిందని చెప్పారు. ఈ సవరణలు రద్దు చేసి అన్యాక్రాంతమైన భూములను తిరిగి పేదలకే అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు తూతూ మంత్రంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ, ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. కోనేరు రంగారావు కమిటీ 40 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసేందుకు అవకాశం ఉందని తేల్చినప్పటికీ ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి భూములు చూపించని వారు అనేక మంది ఉన్నారని తెలిపారు.

బిఎంకెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం భూములను ఏ విధంగా తన చేతిలోకి తీసుకోవాలనే దుర్బుద్ధితో ఉందని, ఫ్రీ హోల్డ్ భూములకు మార్కెట్ విలువకు రెండున్నర రెట్లు ఫీజు చెల్లిస్తే హక్కులు కల్పిస్తామనడాన్ని తప్పుబట్టారు. పేదలకు సెంటు స్థలం ఇవ్వలేని ఈ ప్రభుత్వాలు వ్యవసాయ భూములు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రిటైర్డు ఐఎఎస్ అధికారి బండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పేదలకు మేలు చేస్తాయంటే అది భ్రమే అవుతుందన్నారు. అన్యాక్రాంతమైన భూములను మార్కెట్ విలువకు రెండున్నర రెట్లు చెల్లిస్తే హక్కులు కల్పించడమంటే ఇది ప్రభుత్వ దోపిడీగానే చెప్పాల్సి ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు చీకటి గదుల్లో బంధించబడి ఉన్నాయన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో కొత్త భూ రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంచడం, జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్న చేతిరాత 1బి రికార్డులను అన్ని మండల తహశీల్దారు కార్యాలయాల్లో అందుబాటులో ఉంచడం, ఇప్పటి వరకూ అన్యాక్రాంతమైన భూమి ఎంతని గుర్తించారు. ఎంతమంది పేదలకు తిరిగి వాటిని అప్పగించారనే విషయాలు వెల్లడించడం, ప్రభుత్వ అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ఇంటి స్థలం లేని వారందరికీ 3 సెంట్ల ఇంటి స్థలాన్ని పంపిణీ చేయడం ఇతర పలు తీర్మానాలను ఈ సందర్భంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎఐఎడబ్ల్యుయు నాయకులు వి శివనాగరాణి, అప్పారావు, బి కోటేశ్వరరావు, శివయ్య, కౌలు రైతు సంఘం నాయకులు వై రాధాకృష్ణ, కెవిపిఎస్ నాయకులు బి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డయేరియా లక్షణాలతో విద్యార్థి మృతి

- మరో పది మంది ఆస్పత్రి పాలు

తమ్మిశెట్టి వెంకట్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- దాచేపల్లి (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన విద్యార్థి డయేరియా లక్షణాలతో మృతి చెందాడు. మరో పది మంది వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం... అంజనాపురంలోని తమ్మిశెట్టి కృష్ణమరాజు, రమణ దంపతుల పెద్ద కుమారుడు వెంకట్ (20) మాచర్లలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం తెల్లవారుజాము నుండి వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యాడు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి మెరుగవ్వపోగా మరింత దిగజారడంతో మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్లకు తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. అదే ప్రాంతానికి చెందిన పలువురు వాంతులు, విరోచనాలతో ఆస్పత్రిలో చేరారు. బాధితుల్లో బండారు చినవీరయ్య, తమ్మిశెట్టి రమణ, తమ్మిశెట్టి కోటేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకట్రావమ్మ దేవళ్ల శాంతి, బాలుడు దేవళ్ల సైదారావు, బాలిక తమ్మిశెట్టి కార్తీకేయ తదితరులు ఉన్నారు. వీరిలో కొందరు స్థానికంగా, మరికొందరు పిడుగురాళ్ల, నరసరావుపేటలో చికిత్స పొందుతున్నారు. కాలనీలో మొత్తం 300 వరకు ఇళ్లు ఉండగా, వీరికి స్థానికంగా ఉన్న బోరు నీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. మంగళవారం సరఫరా అయిన నీరు కలుషితంగా ఉందని, జిగటగా వచ్చిందని, అందుకే డయేరియా ప్రబలిందని స్థానికులు చెబుతున్నారు.

ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు జమ: నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ట్విట్టర్ వేదికగా ఈ మేరకు పోస్టు చేశారు. తూర్పుగోదావరి జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన పోలిశెట్టి శేషయ్య అనే రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేశామని పేర్కొన్నారు. రైతుల కిచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాకుండా గడువు కంటే ముందుగానే తమ ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. రైతులు, కౌలు రైతులు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధితో ఆలోచన చేస్తున్నారనేదానికి ఇదే తార్కాణమని మంత్రి పేర్కొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం

- గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి
- ప్రత్యేక డిఎస్‌సి విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచాం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గిరిజన యువతకు ఉపాధి కల్పించడంతోపాటు, మెరుగైన జీవన విధానాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ప్రజాశక్తి ప్రతినిధితో బుధవారం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందించే ఆర్‌ఎంపి వైద్యులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. దీనివల్ల గిరిజన ఏరియాల్లో వైద్య సేవలు అందించే ఆర్‌ఎంపిలకు ఎక్కువ ఉపయోగం ఉంటుందని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యావంతులకు మెరుగైన ఉపాధి కల్పించడం ద్వారా మెరుగైన జీవనప్రమాణాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం మెగా డిఎస్‌సిలో గిరిజనులకు పోస్టులు కేటాయించారని, పూర్తిస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే ప్రత్యేక డిఎస్‌సి లాంటి వాటిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. ఇదే అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరగుపరచాలని, డ్రాపవుట్స్‌ను నివారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. గిరిజనుల్లో కొండ ప్రాంత గిరిజనులు, మైదాన ప్రాంత గిరిజనులు అనే రెండు రకాలుగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో ఉండేవారిలో ఎక్కువమంది పోడు కొట్టుకుని బతుకుతున్నారని, వారు ఆ ప్రాంతాన్ని వదిలి రాలేరని అన్నారు. వంశపారంపర్యంగా వచ్చే ఆచారాలు కొన్ని ఉంటున్నాయని అది కూడా వారు ప్లెయిన్ ఏరియాలకు రాలేకపోవడానికి ఒక కారణమని చెప్పారు. ప్రభుత్వ పరంగా గిరిజనుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యంగా వైద్య సదుపాయాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిహెచ్‌సిలు దూరంగా ఉండటం, ఉన్నవాటిల్లో మెరుగైన సదుపాయాలు లేకపోవడంతో గర్భిణులకు తీవ్ర సమస్యగా మారిందని వివరించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో మహిళలను పురుషులే మోసుకెళ్లడం చూస్తున్నామని, ఇటువంటి వాటిని తగ్గించి మెరుగైన వైద్య సదుపాయాలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఒక్కో పంచాయతీలో 11 నుండి 20 వరకూ నివాస ప్రాంతాలు ఉంటాయని, వాటిల్లో కొన్ని చోట్ల మాత్రమే ఆర్‌ఎంపిలు ఉంటున్నారని వివరించారు. ఎక్కువమందికి వారి సేవలు అవసరమౌతున్నాయని ఈ నేపథ్యంలో వారికి ఒక గుర్తింపు ఇచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటైన పోలవరం ప్రాజెక్టు విషయంలో ముంపునకు గురవుతున్న గిరిజనులకు ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందని మంత్రి చెప్పారు. గతంలో ఇచ్చిన జిఒ 3ని కోర్టు కొట్టివేసిందని, ఈ నేపథ్యంలో అదే నెంబరుతో, లేదా అదే జిఒ అమలు చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఆ జిఒలో ఉన్న నిబంధనలతోనే మరొక జిఒ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

'శ్రీచైతన్య'లో విద్యార్థిని అనుమానాస్పద మృతి


పాఠశాలను సందర్శించిన డిఇఒ శైలజ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని శ్రీచైతన్య టెక్నో క్యాంపస్‌లో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. చిలకలూరిపేటకు చెందిన కరణం పద్మసుధ (13) గుంటూరు రెడ్డిపాలెంలోని శ్రీచైతన్య టెక్నో క్యాంపస్‌లో 8వ తరగతి చదువుతున్నారు. మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో విద్యార్థులు అందరూ భోజనం చేస్తుండగా పద్మసుధ హాస్టల్‌లోని తన గదికి వెళ్లారు. అనంతరం ఆమె చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుందని యాజమాన్యం చెప్తోంది. ఆమె మృతికి కారణాలు తెలిపేందుకు ముఖం చాటేసింది. విద్యార్థిని మేనమామ వాసు మీడియాతో మాట్లాడుతూ.. పద్మసుధ మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. పాఠశాల యాజమాన్యం ఫోన్ చేసి మీ అమ్మాయికి సీరియస్‌గా ఉందని, ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించినట్లు చెప్పిందని, తర్వాత కొద్దిసేపటికే జిజిహెచ్‌లో ఉందని తెలిపిందన్నారు. ఆస్పత్రిలో పాఠశాలకు సంబంధించి ఎవ్వరూ లేరని తెలిపారు. క్యాంపస్‌కు వచ్చి చూస్తే హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆనవాళ్లే లేవని తెలిపారు. స్కూల్ సిబ్బంది కూడా విద్యార్థిని మృతికి వివిధ కారణాలు చెబుతున్నారని పేర్కొన్నారు. పద్మసుధ బాగానే చదువుతుందని, ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించారు. బాలిక మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి యం.కిరణ్ డిమాండ్ చేశారు.

అండగా ఉంటాం : మంత్రి మనోహర్

- సహన కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

సహన కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న మంత్రి మనోహర్

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

అసాంఘిక శక్తులను టిడిపి కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో నూ ఉపేక్షించదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనో హర్ అన్నారు. రౌడీషీటర్ చేతిలో గాయపడి మృతి చెందిన తెనాలి ఐతానగర్‌కు చెందిన మధిర సహన కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే ఘటన తెనాలిలో జరగడం బాధాకరమన్నారు.ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని తెలిపారు.

రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: సిపిఎం

సహన మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మృతురాలి కుటుంబ సభ్యులను సిపిఎం నేతలు పరామర్శించి ఓదార్చారు. ఆమె మృతికి నివాళులర్పించారు.

విజయవాడలో ముగిసిన డ్రోన్ సదస్సు

- రెండో రోజు పలు అంశాలపై చర్చలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డ్రోన్ టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు అమరావతి డ్రోన్ సదస్సుతో ముందడుగు పడిందని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన అమరావతి డ్రోన్ సదస్సు బుధవారం ముగిసింది. రెండవ రోజు సదస్సులో డ్రోన్ రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో కూడిన బృందాలు పలు అంశాలపై విస్తృతంగా చర్చించాయి. ఐఐటి మద్రాస్ డిఫెన్స్ డ్రోన్ విభాగాధిపతి హెచ్‌ఎస్‌ఎన్‌మూర్తి ఆధ్వర్యాన 'వార్‌ఫేర్ విత్ ఇండిజినస్ డ్రోన్ అండ్ యాంటీ డ్రోన్ టెక్నాలజీస్'పై చర్చించారు. అదేవిధంగా హంచ్ మెబిలిటికి చెందిన అమిత్ దత్తా నేతృత్వంలో 'డ్రోన్ రంగంలో పెట్టుబడుల పరంగా సవాళ్లపై చర్చ జరిపారు. రెడ్వింగ్ ల్యాబ్స్ కో-ఫౌండర్ అన్షుల్ శర్మ ఆధ్వర్యాన 'ఆరోగ్య రంగంపై ఎరియల్ మెడికల్ సపోర్ట్, డ్రోన్ అంబులెన్స్' తదితర అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె నివాస్, ఎపిఎంఎస్‌ఐడిసి ఎమ్‌డి జి లక్ష్మీశా చర్చల్లో పాల్గొని డ్రోన్ టెక్నాలజీతో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయడంలో డ్రోన్ సాంకేతిక అభివృద్ధి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో డ్రోన్ సాంకేతికత అనుసంధానం సాధ్యాసాధ్యాలపైన చర్చించారు. డిజిటల్ భూ రికార్డుల రూపకల్పనలో డ్రోన్ సాంకేతికత వినియోగంపై ప్రకాశం జిల్లా జెసి రోణంకి గోపాలకృష్ణ ప్రసంగించారు. డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు స్మిత్ షా నేతృత్వంలో డ్రోన్ రంగానికి అవసరమైన మానవ వనరుల అభివృద్ధిపై చర్చ జరిగింది. రానున్న ఐదేళ్లలో ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. దీంతో పరిశోధన, అభివృద్ధి, వినియోగానికి సంబంధించిన గణనీయ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అయితే పెట్టుబడుల పరంగా కొన్ని సవాళ్లు ఉన్నాయని, వీటిని ఎదుర్కొనేలా, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు కృషి చేస్తాయనే భరోసా ఈ సదస్సుతో లభించిందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. డ్రోన్ సదస్సు విజయవంతం కావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ఐఅండ్ఐ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్, ఎపి డ్రోన్ కార్పొరేషన్ ఎమ్‌డి కె దినేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

కార్మికవర్గంపై దాడిని అడ్డుకుందాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం చేస్తోన్న దాడిని అడ్డుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు ఎం రాజశేఖర్, డి ఆదినారాయణ, ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 1350వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో ప్లాంట్ వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాశ్వత ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం చేస్తోన్న కుట్రలను వెంటనే నిలుపుదల చేయాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని చెబుతూనే మరోవైపు కార్మిక వర్గంపై దాడిని ఉధృతం చేస్తున్నారని తెలిపారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

సిపిఎం సీనియర్ నాయకులు

పూనెం సత్యనారాయణ హఠాన్మరణం

నివాళులర్పిస్తున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సిపిఎం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి- విఆర్.పురం (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం మండలానికి చెందిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పెద్దమట్టపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ పూనెం సత్యనారాయణ (54) బుధవారం హఠాన్మరణం చెందారు. తన పొలంలో మినుము విత్తనాలు వేస్తుండగా కుప్పకూలి పడిపోయారు. ఆయనను రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుండి కూనవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సత్యనారాయణ అంత్యక్రియలను రేఖపల్లిలో గురువారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఉదయం పది గంటలకు సంతాప సభ, 12 గంటలకు అంతిమయాత్ర జరగనుందని చెప్పారు. మండలంలోని పెదమట్టపల్లి పంచాయతీ నూతిగూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణకు భార్య సరోజిని, కుమారులు కిరణ్, ప్రదీప్‌కుమార్, కుమార్తె సుజాత ఉన్నారు. డివైఎఫ్ఐ ద్వారా ప్రజా ఉద్యమ ప్రస్థానం ప్రారంభించిన ఆయన సిపిఎం విఆర్.పురం మండల కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేశారు. ప్రస్తుతం సిపిఎం ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా కమిటీ సభ్యులుగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పోలవరం నిర్వాసితుల పోరాటం, భూ పోరాటం, తునికాకు కార్మికుల సమస్యలు, పోడు భూములకు పట్టాలు, రేఖపల్లి పంచాయతీలో ఇంటి స్థలాల కోసం అనేక పోరాటాలు చేశారు. ఈ సందర్భంలో ఆయనపై అక్రమ కేసులు బనాయించడంతో జైలు జీవితం గడపాల్సి వచ్చింది. గత పంచాయతీ ఎన్నికల్లో రేఖపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా సత్యనారాయణ భార్య సరోజిని, చిన్నమట్టపల్లి ఎంపిటిసి సభ్యులుగా చిన్న కుమారుడు పూనెం ప్రదీప్‌కుమార్ ఎన్నికయ్యారు.

పలువురు సంతాపం

సత్యనారాయణ భౌతికకాయాన్ని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాణిశ్రీ, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, కూనవరం వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య, జడ్‌పిటిసి సభ్యులు వాళ్ల రంగారెడ్డి, సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు కాకి వెంకటేశ్వర్లు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, టిడిపి నాయకులు జమాల్ ఖాన్, వైసిపి నాయకులు మరియదాసు, ముత్యాల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ముత్యాల రాంబాబు, సిఐటియు నేతలు పల్లపు వెంకట్, రాజేశ్వరి, యుటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. మంగళగిరిలోని హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ కమిషనరేట్‌లో వివిధ జిల్లాల ఎడిలు, డిడిలతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. చేనేత వస్త్రాలపై జిఎస్‌టి మినహాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నేత కార్మికులకు ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. వీరికి క్యాష్ వైద్యం అందించేలా బీమా సదుపాయం కల్పిస్తామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. టిడిపి హయాంలో ఉన్న అన్ని పథకాలనూ తిరిగి అమలు చేస్తామన్నారు. ప్రస్తుతమున్న టెక్స్‌టైల్ పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు చీరాలలో నూతన టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా, నిద్రాణ స్థితిలో ఉన్న సంఘాలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీ ఎన్ని సంఘాలను ఏర్పాటు చేయబోతున్నారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల కారణంగా చేనేత కార్మికులు ఎంతమేర నష్టపోయారనే విషయంపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళిశాఖ కమిషనరు రేఖారాణి, అడిషనల్ డైరెక్టరు శ్రీకాంత్ ప్రభాకర్, జెడి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

విద్యార్థిని కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

- బాధిత కుటుంబానికి సిఎం చంద్రబాబు పరామర్శ

ప్రజాశక్తి-బద్వేలు (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా బద్వేలులో పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బుధవారంనాడు విద్యార్థిని తల్లితో సిఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. నిందితుడిని అరెస్టు చేశారని, కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరుపుతామని చెప్పారు. బాలిక సోదరుడికి చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థిని తల్లికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ అధితి సింగ్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి పరిహారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ చంద్రమోహన్, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఇద్దరు విద్యార్థుల మృతి

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)

కిరణ్ (ఫైల్)

ఎస్.యాసిన్ (ఫైల్)

రైలు ఢీకొని ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. ఈ సంఘటన అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికుల కథనం మేరకు.. పీలేరు పట్టణంలోని ఎస్‌కెడి నగర్‌కు చెందిన కె.కిరణ్ (19), పద్మావతి నగర్‌కు చెందిన ఎస్.యాసిన్ (18) అనే విద్యార్థులు మంగళవారం అర్ధరాత్రి స్థానిక రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్ వద్దకెళ్లి కూర్చున్నారు. అదే సమయంలో నాగర్ కోయిల్ నుంచి ముంబయి వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన లోకో పైలట్ రైలును ఆపి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. విద్యార్థులు ఇరువురూ స్థానికంగా ఓ ప్రయివేట్ కళాశాలల్లో ఒకరు డిగ్రీ ద్వితీయ సంవత్సరం, మరొకరు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారిని దర్శించుకుని వస్తున్న సీతక్క

తిరుమల శ్రీవారి సన్నిధిలో తెలంగాణ మంత్రి సీతక్క

ప్రజాశక్తి- తిరుమల

తెలంగాణ మంత్రి సీతక్క కుటుంబ సమేతంగా బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండలంలో శ్రీవారి తీర్థప్రసాదాలతోపాటు టిటిడి కేలండర్ అందజేశారు. ఆలయం వెలుపల మీడియాతో సీతక్క మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారి తాను తిరుమలకు వచ్చినట్లు తెలిపారు. పని ఒత్తిడి వల్ల మొక్కులు చెల్లించుకోవడం ఆలస్యమైందని, శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఏనుగు దాడిలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -రామకుప్పం (చిత్తూరు జిల్లా)

రెడ్డు నాయక్ (ఫైల్)

ఏనుగు దాడిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిఎంకె తాండాకు చెందిన చెందిన రెడ్డు నాయక్ (47) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించేవారు. రెండు నెలల క్రితం ఆయన భార్య ప్రమీల అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుంచి తరచూ రెడ్డు నాయక్ అటవీ సరిహద్దులోని స్మశానంలో భార్య సమాధి వద్దకు వెళ్లివచ్చేవారు. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా వెళ్లి వస్తుండగా ఏనుగు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రెడ్డు నాయక్‌కు ఓ కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా అటవీ అధికారి భరణి, డాక్టర్ సురేష్ పరామర్శించారు. రెడ్డు నాయక్ కుమారుడు సైరాజ్‌కు రూ.10 లక్షల పరిహారం అందజేశారు. ఘటనా స్థలాన్ని కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎఫ్‌ఆర్‌ఒ జయశంకర్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నష్టాల బాటలో 'ఇటుక పరిశ్రమ'

- ఇసుక కొరతతో నిలిచిన నిర్మాణాలు • పడిపోతున్న అమ్మకాలు • పనుల్లేక కార్మికులు విలవిల

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

గత ప్రభుత్వంలో మాదిరిగానే టిడిపి కూటమి సర్కారులోనూ ఇసుక కష్టాలు తప్పడం లేదు. నెలల తరబడి ఇసుక సక్రమంగా అందుబాటులో లేక నిర్మాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో, అమ్మకాలు పూర్తిగా పడిపోయి ఇటుక నిల్వలు పేరుకుపోయాయి. ఇటుక పరిశ్రమ నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతోంది. పనుల్లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మండపేట, అనపర్తి, రాయవరం, బిక్కవోలు, ఆలమూరు, రామచంద్రపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, కడియం మండలాల్లో ఎక్కువగా ఇటుక బట్టీలు ఉన్నాయి. మెట్ట ప్రాంతమైన పిఠాపురం, పెద్దాపురంలోని కొన్ని మండలాల్లోనూ ఇటుకలను తయారు చేస్తున్నారు. సుమారు 14 వందల ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 750 వరకూ ఇటుక బట్టీలు ఉన్నాయి. బట్టీ స్థాయిని బట్టి ఒక్కో దానిలో రోజుకు సీజన్లో 10 వేల నుంచి 40 వేల ఇటుకలను తయారు చేస్తుంటారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం, శ్రీకాకుళం, గుంటూరు, విజయనగరం జిల్లాల నుంచే కాకుండా పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల వలస కూలీలు ఈ బట్టీల్లో పని చేస్తున్నారు.

నిల్వ ఉన్న ఇటుక బట్టీలు

అస్తవ్యస్తం

ఇసుక కొరత లేని సమయాల్లో రోజుకి 20 వేల నుంచి 40 వేల ఇటుక అమ్మకం జరిగేవి. ఒక్కోసారి లక్ష ఇటుకలను అమ్మిన సందర్భం కూడా ఉన్నాయి. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయి ఇటుక వినియోగం పూర్తిగా తగ్గిపోయింది. నాలుగు నెలలుగా పది వేల ఇటుకను కూడా అమ్మలేకపోయామని పిఠాపురం మండలం విరవాడ, విరవ గ్రామాలకు చెందిన బట్టీ యజమానులు పంతం శ్రీను, కందా రాజు, కందా శివ, మంజునాథ వాపోయారు. నిర్మాణాలు సక్రమంగా జరిగే సమయంలో వెయ్యి ఇటుక రూ.7 వేలు ఉండగా ప్రస్తుతం రూ.5 వేలు మాత్రమే పలుకుతోందని తెలిపారు. కొనేవారు లేక ఇటుక నిల్వలు పేరుకుపోయాయని చెప్పారు. ఒక్కో బట్టీలో మూడు లక్షల వరకూ ఇటుక నిల్వ ఉండిపోయిందని, వీటి తయారీకి రూ.16 లక్షల వరకూ పెట్టుబడి అయిందని చెప్తున్నారు. వెయ్యి ఇటుక తయారీకి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకూ ఖర్చవుతోంది. అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని, ధర పడిపోవడంతో నష్టాలు వస్తున్నాయని, వడ్డీ కూడా కట్టలేకపోతున్నామని ఇటుక బట్టీల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తయారైన ఇటుక కొనేవారు కూడా లేక ఈ పరిస్థితి తలెత్తిందని విరవాడ గ్రామానికి చెందిన బట్టి నిర్వాహకులు బోయి నాగేశ్వరరావు తెలిపారు. గతేడాది వెయ్యి ఇటుక బట్టీ వద్ద రూ.6 వేల నుండి నుంచి రూ.7 వేల వరకూ అమ్మగా, ప్రస్తుతం రూ.4 వేల నుంచి రూ.5 వేలు వరకూ మాత్రమే అమ్ముడవుతోందని ఆయన చెప్పారు.

ఉపాధికి దూరమైన కార్మికులు

ఇసుక బట్టీలపై పది వేల మందికిపైగా కార్మికులు ఆధారపడ్డారు. ఒక్కో బట్టీలో 30 మంది వరకూ కార్మికులు ఉన్నారు. బట్టీల వద్దే తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. 25 ఏళ్ల నుంచి ఇక్కడే పనిచేస్తున్న కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయి. కొత్త ఇటుక తయారీ లేకపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోయారు. యజమానులు అడ్వాన్సుగా ఇచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు ఖర్చయిపోయాయని, తమ కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

నాలుగు నెలలుగా ఇటుక బట్టి పని ఉండడం లేదు. ఉపాధి కోసం సుదూర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చాము. ఇటుక బట్టీలు మూతపడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం వెంటనే స్పందించి వలస కార్మికులను ఆదుకోవాలి.

- రుణ, బట్టీ కార్మికురాలు (పశ్చిమ బెంగాల్)

ఎలా బతికేది?

ఇసుక కొరత వల్ల ఇటుకను ఎవరూ కొనడం లేదని యజమానులు చెబుతున్నారు. నాలుగు నెలలుగా కొత్త ఇటుక తీయలేదు. మాకు ఉపాధి లేకుండాపోయింది. కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఎలా బతకాలో అర్థం కావడం లేదు.

- స్వరూప్ (పశ్చిమబెంగాల్ నుంచి వచ్చారు), బట్టీ కార్మికుడు, విరవాడ, పిఠాపురం మండలం

మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు రెట్టింపు : ఆర్‌బిఐ

న్యూఢిల్లీ : కరోనా తర్వాత భారత్‌లో డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరిగిపోయాయి. గడిచిన మూడేళ్లలోనే రెట్టింపు అయ్యాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. అయినప్పటికీ.. ఇప్పటికీ నగదు చెల్లింపుల లావాదేవీలు 60 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఆర్‌బిఐ రిపోర్ట్ ప్రకారం..2021 మార్చి ముగింపు నాటికి డిజిటల్ చెల్లింపుల వాటా 14-19 శాతంగా ఉండగా.. 2024 మార్చి నాటికి 40-48 శాతానికి ఎగిశాయి. ఇదే సమయంలో నగదు వినియోగం భారీగానే నమోదయ్యిందని ఆర్‌బిఐ కరెన్సీ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన ప్రదీప్ భుయాన్ తెలిపారు.

2021 జనవరి-మార్చి కాలంలో ప్రయివేటు వినిమయంలో నగదు వాటా 81-86 శాతంగా ఉందన్నారు. 2024 జనవరి- మార్చి కాలంలో 52-60 శాతంగా నమోదయ్యిందన్నారు. మోడీ సర్కార్ 2016లో పెద్ద నోట్ల పేరుతో రూ.500, రూ. 1000 నోట్ల రద్దు చేసిన సమయంలో యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చెల్లింపుల విధానం ప్రారంభమైన సంగతి తెలిసిందే.

శ్రీవాణి బ్రేక్ దర్శన టికెట్ల జనవరి నెల కోటా విడుదల

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవాణి బ్రేక్ దర్శన టికెట్లు 2025 జనవరి నెల కోటాను బుధవారం ఉదయం 11 గంటలకు టిటిడి విడుదల చేసింది. రోజుకు 500 టికెట్లు, 100 గదుల చొప్పున యాత్రికులకు అందుబాటులో ఉంచింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని 2025 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు టికెట్ల విడుదల వాయిదా వేసినట్లు తెలిపింది. యాత్రికులు గమనించి తదనుగుణంగా టికెట్లను బుక్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో టిటిడి పేర్కొంది.

అందరికీ నాణ్యమైన విద్యతోనే దేశాభివృద్ధి

- పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి- కాకినాడ

అందరికీ నాణ్యమైన విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. 'విద్యారంగం - సవాళ్లు' అనే అంశంపై కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో బాలసుబ్రహ్మణ్యం ముఖ్యవక్తగా మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో ఉత్పత్తిలో భాగస్వాములయ్యే వారికి తప్పనిసరిగా విద్యను అందించారని గుర్తు చేశారు. మనదేశంలో మాత్రం చదువు కొందరికే పరిమితం చేశారని తెలిపారు. ప్రపంచంలో విద్యాభివృద్ధికి సంబంధించిన నివేదికల రూపకల్పనలో భారత్ భాగస్వామ్యం లేదన్నారు. స్వాతంత్ర్యానికి ముందు.. తరువాత కూడా అందరికీ చదువు అనే నినాదం వచ్చిందన్నారు. కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తాజాగా ఢిల్లీలో ప్రభుత్వ విద్యారంగం బలంగా ఉందని తెలిపారు. కేరళ తరహాలో ఎలిమెంటరీ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని సూచించారు. మ్యాథమెటిక్స్‌లో ప్రయివేటు స్కూల్లో చదివే పిల్లల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలే మెరుగ్గా ఉన్నారన్నారు. కొన్ని సర్వేల ప్రకారం ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గణితంలో మెరుగ్గా ఉన్నట్లు తేలిందన్నారు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ విద్యాభివృద్ధితో ముడిపడి ఉంటుందని తెలిపారు. అమెరికా వంటి దేశాల్లోనూ కామన్ స్కూల్, నైబర్ హుడ్ స్కూల్ అనే విధానం అమలులో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం సామాన్యులకు చదువును మరింత దూరం చేసే విధంగా ఉందన్నారు. మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో బిడ్డల చదువు కోసం తల్లిదండ్రులు చాలా ప్రయాస పడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులకు భారం కాకుండా, నాణ్యమైన విద్య అందరికీ అందాలనే డిమాండ్ పౌర సమాజం నుండి రావాలని కోరారు. తద్వారా పాలకుల విధానాలు మారతాయని తెలిపారు. ఈ సదస్సుకు పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు అధ్యక్షత వహించగా, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జెవివి కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీరామారావు, స్టడీ సర్కిల్ వ్యవస్థాపక కన్వీనర్ సిహెచ్‌వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

చివరి అరగంటలో అమ్మకాలు
లేచి.. పడిన మార్కెట్లు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కానరావడం లేదు. బుధవారం ఆశాజనకంగానే ప్రారంభమైన సూచీలు.. చివరి అరగంటలో అమ్మకాల ఒత్తిడితో తుదకు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ ఉదయం 79,921 పాయింట్ల వద్ద ప్రారంభం కాగా.. ఇంట్రాడేలో 80,646 గరిష్టానికి చేరగా.. మరో దశలో 79,892కనిష్ఠానికి పడిపోయింది. తుదకు 138.74 పాయింట్ల నష్టంతో 80,082 వద్ద ముగిసింది. అదే బాటలో నిఫ్టీ 37 పాయింట్ల నష్టంతో 24,435 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్అండ్‌టి, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధిక నష్టాలను చవి చూడగా.. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

బిగ్ సిలో దీపావళి డబుల్ ధమాకా ఆఫర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ సి కొనుగోలుదారులను ఆకర్షించడానికి దీపావళి పండుగ సందర్భంగా డబుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. ఈ సీజన్‌లో నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని బిగ్ సి సిఎండి యం బాలు చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువ చేసే మొబైల్ ప్రొటెక్షన్ ఉచితంగా పొందవచ్చున్నారు. రూ12వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్, అదే విధంగా రూ.5,999 విలువ గల ఖచ్చితమైన బహుమతిని కూడా అందిస్తున్నామన్నారు. ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండా మొబైల్ కొనుగోలు చేసే సౌలభ్యం కల్పిస్తున్నామన్నారు. వివో, ఒప్పో, ఎంఐ, రియల్‌మీ మొబైల్ కొనుగోళ్లపై లక్కీ డ్రాలో కార్లు, బైకులు, మొబైల్స్ తదితర బహుమతులను గెలుచు కోవచ్చన్నారు. బ్రాండెడ్ పరికరాలపై 51 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. ఎటిఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టివి, ల్యాప్‌టాప్, ఎయిర్ కండీషనర్లను కొనుగోలు చేయవచ్చన్నారు.

విస్తరణపై ఎడెల్విస్ లైఫ్ దృష్టి

న్యూఢిల్లీ : తన పంపిణీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడం ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. దేశవ్యాప్తంగా ఖాతాదారులను పెంచుకోవడం కోసం వ్యూహాత్మక భాగస్వాములను ఎంచుకుంటున్నట్లు ఆ సంస్థ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అనూప్ సేథ్ అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఇఎస్ఎఫ్ బ్యాంక్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామన్నారు.

జొమాటో డెలివరీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

బెంగళూరు : ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో తన వినియోగదారులపై మరోమారు భారం పెంచాలని నిర్ణయించింది. బుధవారం నుంచి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.10కి పెంచింది. ఇంతక్రితం ప్రతి ఆర్డర్‌పై రూ.7 వసూలు చేస్తుంది. దీనికి అదనంగా మరో రూ.3 పెంచినట్లు వెల్లడించింది. దేశంలో కొనసాగుతున్న పండుగ సీజన్ సందర్భంగా వినియోగదారులకు తమ సర్వీసుల్ని విజయవంతంగా అందించేందుకు వీలుగా ఈ ఫీజును పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. తొలిసారి ప్లాట్‌ఫామ్ ఫీజును 2023లో ప్రవేశపెట్టింది. అప్పుడు రూ.2గా ఉండగా.. దీన్ని క్రమంగా పెంచుతూ వచ్చింది. ఈ సంస్థ రోజుకు సగటున 20-25 లక్షల ఫుడ్ ఆర్డర్లను డెలివరీ చేస్తోందని అంచనా.

బీమా రంగంలోకి జియో ఫైనాన్సియల్..!

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ఫైనాన్షియల్ సర్వీసు బీమా రంగంలో జాయింట్ వెంచర్ (జెబి) ఏర్పాటు చేసే యోచనలో ఉంది. ఇప్పటికే ఈ అంశంపై అలియాంజ్ ఎస్ఇతో జట్టు కట్టేందుకు చర్చలు జరుపుతోందని సమాచారం. జర్మనీకి చెందిన అలియాంజ్ భారత్‌లో ఇప్పటికే ఉన్న రెండు సంయుక్త భాగస్వామ్య సంస్థలను రద్దు చేసుకోవాలని భావిస్తోంది. ఈక్రమంలో అలియాంజ్, జియో కలిసి జనరల్ ఇన్స్యూరెన్స్, లైఫ్ ఇన్స్యూరెన్స్ సేవల సంస్థను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి.

టాటా మోటార్స్ 'కస్టమర్ కేర్ మహోత్సవ్'

ముంబయి : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తన వాణిజ్య వాహన వినియోగదారులకు సమగ్ర సేవలందించడానికి 'కస్టమర్ కేర్ మహోత్సవ్ 2024'ను ప్రారంభించినట్లు తెలిపింది. వాహనాల శ్రేణికి సంబంధించి తనిఖీలు, విలువ ఆధారిత సేవలు, డ్రైవర్ శిక్షణతో సహా మెరుగైన విక్రయానంతర అనుభవాన్ని అందించడం లక్ష్యంగా ఈ ప్రోగ్రామ్ ఉంటుందని పేర్కొంది. దీన్ని 2500 పైగా డీలర్‌షిప్‌ల్లో 2024 డిసెంబర్ 24 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, లోయలో పడిన ఆర్‌టిసి బస్సు (ఇన్‌సెట్‌లో)

లోయలో పడిన ఆర్‌టిసి బస్సు

- 25 మందికి గాయాలు

ప్రజాశక్తి-పులివెందుల రూరల్ (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఆర్‌టిసి పల్లె వెలుగు బస్సు 30 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కదిరి నుంచి బయల్దేరిన బస్సు పులివెందుల సమీపంలోని డంపింగ్ యార్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో డ్రైవర్ బ్రేకులు వేశారు. బస్సు జారిపోయి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆర్‌టిసి డిఎస్‌పి మురళి నాయక్, సిఐ జీవన్ గంగానాథ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను వెంటనే 108 వాహనం ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు కండక్టర్ నీరుదామణి నడుముకు గాయం కావడంతో ఆమెకు చికిత్స చేశారు. కదిరికి చెందిన షేక్ షావూర్ జశాకు చెయ్యి, ముదిగుబ్బ మండలానికి చెందిన వెంకట శివమ్మకు భుజం విరిగాయి. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ కిషోర్, పులివెందుల ఆర్‌డిఒ అన్నపూర్ణ ప్రత్యూష భానుశ్రీ, తహశీల్దార్ నజీర్ అహ్మద్, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ ప్రవీణ్ పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ గంగిరెడ్డి పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు.

చిలమత్తూరు ఘటనలో మరొకరు అరెస్టు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్ (శ్రీ సత్యసాయి జిల్లా)

శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో పరారీలో ఉన్న మరో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి వి.రత్న బుధవారం విలేకరులకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చిలమత్తూరు సమీపంలోని పేపర్ మిల్లులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న ఓ కుటుంబంలోని ఇద్దరు అత్తాకోడళ్లపై ఈ నెల 12న ఆరుగురు అత్యాచారం చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ నెల 14న ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనలో 2వ ప్రధాన నిందితుడు చాకలి శ్రీనివాసులు పరారీలో ఉన్నారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు హిందూపురం సమీపంలోని పూలకుంటలో ఆయనను అరెస్టు చేశారు. హిందూపురం, చిలమత్తూరు ప్రాంతాల్లో ఈ ముఠా పలు నేరాలకు పాల్పడినట్లు తమ విచారణలో తేలిందని, బాధితులు ఎవరైనా ఉంటే ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసులు నమోదు చేస్తామని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.



వెలువడినది
వ్యవసాయ కార్మిక రంగంలో కృషి - సమీక్ష
(2024 జనవరి 28- 30 తేదీల్లో తిరువనంతపురం, కేరళలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 20/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099018, 9490099057



వెలువడినది
జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై నివేదిక
(2024 సెప్టెంబర్ 29,30 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 15/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866-2577202, 9490099057

ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన

సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
CIN-U27100TG2007PLC056809
లిక్విడేటర్ వారి చిరునామా: నెం.6-3-249/6, 'అల్కాజర్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇమెయిల్- cirp.sbil@gmail.com

లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన CIN-U27100TG2007PLC056809 ని కలిగిఉన్న మెసర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క క్రింది ఆస్తులు మరియు ఆస్తులు లిక్విడేటర్ ద్వారా ఇక్కడ ఉన్న పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం: అప్షన్ ఏ లేదా అప్షన్ అనుసరించి "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ఏదేని రికోర్స్ లేకుండా అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.

వివరణ	వేలం తేదీ& సమయం	రిజర్వు ధర	ఈఎండి (రీఫండబుల్)	బిడ్ పెంపుదల మొత్తం
ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32ఏ మరియు 33(1) తో చదవగల రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్‌సర్న్ ప్రాతిపదికగా కంపెనీ యొక్క అమ్మకం	19.11.2024 మంగళవారం ఉ.11.00గం.ల నుండి మ.01.00గం.లు ఐఎస్టీ	రూ.5.40 కోట్లు	రూ.0.54 కోట్లు	రూ.0.10 కోట్లు
అప్షన్ : బి				
ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32ఏ మరియు 33(1) తో చదవగల రెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం గోయింగ్ కన్‌సర్న్‌గా కార్పొరేటర్ డేటార్ యొక్క వ్యాపారాల అమ్మకం.	19.11.2024 మంగళవారం ఉ.11.00గం.ల నుండి మ.01.00గం.లు ఐఎస్టీ	రూ.5.40 కోట్లు	రూ.0.54 కోట్లు	రూ.0.10 కోట్లు

1) ఇ-వేలం ప్లాట్ ఫారమ్ https://nesl.co.in/ ద్వారా దిగువ సంతకందారు వారిచే విక్రయం చేయబడుతుంది (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
2) అమ్మకం అనునది 'ఎక్కడ ఎలా ఉన్నది & అక్కడ అలాగే, ఏదేని రికోర్స్ లేకుండా అనే ప్రతిపాదికన నిర్వహించబడును.
3) ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కొరకు https://nesl.co.in/ లేదా www.sai bhaskar ironslimited.in లో అందుబాటులో ఉన్నపూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా లిక్విడేటర్, cirp.sbil@gmail.comకు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు, ఫోన్ నెం.9959223615.
4) ఇ-వేలం వివరాలు & పాల్గొనడం కోసం, శ్రీ.అరవేంతన్ ఎస్ ఇ, ఫోన్ నెం.93846 76709, ఇమెయిల్: araventhanse@nesl.co.in లేదా గుంజన్ నరులా, ఫోన్ నెం.8178446956, ఇమెయిల్: gunjann@nesl.co.in వారిని సంప్రదించండి.
5) ఆసక్తిగల బిడ్డరుదారులు ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 07.11.2024న సా.5:00 గం.లు ఐఎస్టీకి.
6) అర్హత కలిగిన బిడ్డర్లు మాత్రమే ఇఎండి & ఇతర ఫారాలను చెల్లించడానికి చివరి తేదీ మరియు సమయం: 17.11.2024న సా.5:00గం.లు ఐఎస్టీకి.
7) ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి, బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.
8) ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
9) ఇ-వేలం నోటీసులో ఏదైనా అనుబంధం / స్పష్టీకరణలు & సవరణలు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రక్రియ పత్రం కార్పొరేట్ డేటార్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. పబ్లిక్ ప్రకటన లేదా పేపర్

డా.కొండపల్లి వెంకట్ శ్రీనివాస్
Reg. No. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
ఇమెయిల్: cirp.sbil@gmail.com

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-10-2024

సంపాదకీయం

భయపెట్టే పచ్చదనం

పచ్చదనం కంటికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. భూగోళాన్ని రక్షిస్తుంది. అందుకే పెద్దఎత్తున చెట్లను పెంచాలని పర్యావరణవేత్తలు చెవిన ఇల్లు కట్టుకుని చెబుతుంటారు. కానీ, అంటార్కిటికా దీనికి భిన్నం. అక్కడ పెరుగుతున్న పచ్చదనం శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. భూగోళం భవిత ఏమిటన్న భయాన్ని కలిగిస్తోంది. ఏ వాతావరణ మార్పులను అడ్డుకోవడానికి చెట్లను పెంచాలని చెబుతారో, ఆ మార్పుల కారణంగానే అంటార్కిటికాలో పచ్చదనం పెరుగుతుండటమే దీనికి కారణం. దుప్పటి పరిచినట్టు కిలోమీటర్ల తరబడి తెల్లటి మంచు తప్ప మరేమీ కనపడని హిమఖండం అంటార్కిటికా వాతావరణ మార్పుల కారణంగా క్రమేణా వేడెక్కుతుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఉష్ణతాపానికి తరతరాలుగా ఇక్కడ పేరుకుపోయిన మంచు వేగంగా కరుగుతోంది. ఎంతగా అంటే, ఎప్పుడూ మైనస్ డిగ్రీలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు వేసవిలో పది డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వేడి గాలులు కూడా వీస్తున్నాయి. భూగోళం మీద ఉష్ణోగ్రత పెరుగుదల రేటు అత్యధికంగా అంటార్కిటికాలోనే నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. ఫలితంగా గత ఐదు సంవత్సరాల కాలంలోనే నాలుగు లక్షల మీటర్ల మేర పచ్చదనం విస్తరించింది. హిమానీ నదాలు కరుగుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే సముద్రమట్టాలు పెరిగి భూగోళం ఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుంది. ఇదొక్కటే కాదు, ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారి సహారాను ఇటీవల వరదలు ముంచెత్తడం కూడా ఇటువంటి ఆందోళన కలిగించే పరిణామమే! సెప్టెంబర్ నెలలో చోటుచేసుకున్న సహారా వర్షాలు, వరదలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనం ప్రకారం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులతో పాటు కలవరపరిచే వరదలు కూడా సహారా భవిష్యత్తులో భాగం కానున్నాయి. ఇసుక ప్రవాహాలకూ దారి తీసే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం హెచ్చరించింది. అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం రూపొందించిన 2024 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్టు ముంచుకొస్తున్న సంక్షోభం గురించి చేసిన హెచ్చరికను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఉద్గారాల నియంత్రణలో వివిధ దేశాల ప్రభుత్వాలు తమ లక్ష్యాలను చేరుకున్నప్పటికీ ప్రపంచ ఉష్ణోగ్రతల స్థాయి 2.7 సెల్సియస్ డిగ్రీలకు పెరిగే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరించింది. సౌర, పవన ఇంధనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధన వినియోగం తగ్గకపోగా ఏటికేడాది మరింతగా పెరుగుతోందని ఈ నివేదికలో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

మన దేశంమీద కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గత వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చవి చూడగా, వర్షాకాలంలో భారీ వరదలు సృష్టించిన నష్టాలతో దేశం అతలాకుతలమైంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాంలతో పాటు మన రాష్ట్రానికి కూడా నైరుతి రుతుపవనాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదల కారణంగా తరచూ ముంపునకు గురయ్యే ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విజయవాడ కూడా చేరింది. అధికారిక లెక్కల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రుతపవనాల సంబంధిత విపత్తుల వల్ల 1,400 మంది అధికంగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 200 మంది మరణించారు. ఆస్తి నష్టం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నివారణ చర్యల కంటే, విపత్తు అనంతర ఉపశమన చర్యలపైనే ప్రభుత్వాలు అధికంగా దృష్టి సారించడం ఈ పరిస్థితికి కారణం. వాతావరణ మార్పుల ప్రభావం అనివార్యంగా మారిన పరిస్థితుల్లో ప్రోయాక్టివ్ విధానాల అమలుకు ప్రభుత్వాలు సిద్ధం కావాల్సి ఉంది. ఈ దిశలో అవసరమైన సమగ్ర చర్యలను దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నవంబర్ నెలలో ఐక్యరాజ్యసమితి వార్షిక వాతావరణ చర్చలు (కాప్-29) అజర్‌బైజాన్‌లో జరగనున్నాయి. ఈ సమావేశంలోనైనా మన దేశం స్వతంత్ర గళం వినిపించాలి. ఉద్గారాల విషాన్ని వెదజల్లడంపై సంపన్న దేశాలను నిలదీయాలి. అటువంటి స్వతంత్ర వైఖరే వాతావరణ మార్పుల విపత్తుల నుండి మన దేశాన్ని, అంటార్కిటికా వంటి మంచు ఖండాల్ని, మొత్తం భూగోళాన్ని కాపాడుతుంది.

మహనీయుల మాట

చదువుకున్న పౌరులు లేకుండా
ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు.
కట్లు తెంపుకోవడానికి
కత్తి లాంటి ఆయుధం
చదువొక్కటే.

- నెల్సన్ మండేలా

మైక్రో ఆర్.ఎన్.ఏ ల ప్రజాసైన్స్‌కు నోబెల్

విశ్లేషణ

ఎస్. కృష్ణస్వామి

ఈ సంవత్సరం వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఇద్దరు అమెరికన్ శాస్త్రవేత్తలకు అక్టోబర్ 7న ప్రకటించారు. విక్టర్ అంబ్రోస్ (యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ మెడికల్ స్కూల్), గ్యారీ రూవ్‌కున్ (మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ అండ్ హార్వర్డ్ మెడికల్ స్కూల్)లు మైక్రో ఆర్.ఎన్.ఏ లను ఆవిష్కరించినందుకు నోబెల్‌ను ప్రకటించారు. జన్యు వ్యక్తీకరణ అనే ఒక జీవ ప్రక్రియలో మైక్రో ఆర్.ఎన్.ఏ లు తీసుకునే కీలక పాత్రపై జరిగిన పరిశోధన ఇది. ఇందులో అనేక సంభావ్యతలు, భవిష్యత్ పరిశోధనావకాశాలు ఉన్నాయి. కానీ, ఈ పరిశోధన తక్షణ రోజువారీ ఉపయోగాల గురించి వెంటనే చెప్పలేము.

ప్రతి జీవకణ డి.ఎన్.ఏ లలో ఉండే క్రోమోజోములలో జన్యు సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. డి.ఎన్.ఏ ముక్కలే జీన్స్. ఈ జీన్స్ ఎం.ఆర్.ఎన్.ఏ లు (మెసెంజర్ ఆర్.ఎన్.ఏ)గా మారతాయి. అవి మళ్లీ, కణ ద్రవంలో ప్రోటీన్లను సంశ్లేషిస్తాయి. ఈ ప్రోటీన్లు కణంలో వివిధ పనులు నిర్వహించే పని వాళ్ళ లాంటివి. ప్రతి ప్రాణి జీవ కణంలోనూ క్రోమోజోములు, జన్యువులు ఒకే విధంగా ఉంటాయి. కానీ వివిధ జీవ కణాలు వివిధ రకాలైన పనులను చేయడం చూస్తాం. ఉదాహరణకు కండర కణజాలం వేరు, నాడీ కణజాలం వేరు. ఏయే ప్రోటీన్లు అవసరమో అవి మాత్రమే తయారయ్యేట్లు, జన్యు నియంత్రణ జరుగుతూ ఉంటుంది. శరీర అంతః పర్యావరణంలో జరిగే మార్పులకు అనుగుణంగా జీవకణాలు తగిన విధులను నిర్వహిస్తూ ఉంటాయి. ఈ ప్రక్రియలకు విఘాతం కలిగినప్పుడు, క్యాన్సర్, డయాబెటిస్, ఆటో ఇమ్యూన్ జబ్బులు రావడం చూస్తాం.

మైక్రో ఆర్.ఎన్.ఏ లు...

శాస్త్రవేత్తలు 1960లలో జీవకణాలలో కొన్ని కారకాలను (ట్రాన్స్‌క్రిప్షన్ ఫ్యాక్టర్ల)ను కనుగొన్నారు. ఇవి జీన్స్‌కు అతుక్కొని ఉండే ప్రోటీన్లు. ఏ జన్యువులు ఎం.ఆర్.ఎన్.ఏ లుగా మారాలో ఇవి నిర్దేశిస్తాయి. జన్యు నియంత్రణ జరిగే ప్రక్రియ ఇదే అనుకునేవారు. జన్యు నియంత్రణలపై 1980లలో రాబర్ట్ హోర్విట్జ్ ల్యాబ్‌లో అంబ్రోస్, గ్యారీ పనిచేశారు. రాబర్ట్ హోర్విట్జ్, 2002 నోబెల్ బహుమతి గ్రహీత. ఈయన ఏలిక పాముల (సి.లెగాన్స్ జాతి)పై పరిశోధన చేశాడు. వీటిలో కణాల మృతిపై జన్యు నియంత్రణ ఏ విధంగా ఉంది? అనే పరిశోధనకే నోబెల్ బహుమతి వచ్చింది. ఇప్పుడు ఏలిక పాములను, పరిశోధనలకు బాగా పనికి వచ్చే నమూనా జీవులుగా భావిస్తున్నారు. ఈ నెమటోడ్లలో ఉత్పరివర్తనాల వల్ల కొన్ని పొడవుగా, కొన్ని పొట్టిగా, ఉంటాయి. పొడవు రకాల ఏలిక పాముల జన్యువులు (లిన్-4), పొట్టి వాటిని (లిన్-14) అణచి ఉంచడం వల్ల, ఇది జరుగుతోందని అంబ్రోస్ కనుగొన్నాడు. అయితే ఇది ఏ విధంగా జరిగేదీ అప్పుడు తెలీదు.

అయితే తరువాత, అంబ్రోస్ హార్వర్డ్ యూనివర్సిటీలో, ఒక స్వతంత్ర పరిశోధకుడిగా తన పరిశోధన లిన్-4 జన్యువు డూప్లికేటింగ్‌పై కొనసాగించాడు. అయితే ఆయన సంగ్రహించిన ఆర్.ఎన్.ఏ మరీ చిన్నది కావడంతో పెద్దగా ఉపయోగపడలేదు. ఇదే సమయంలో, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ అండ్ హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో రూవ్‌కున్ లిన్-14పై పరిశోధనలు చేశాడు. ఇద్దరూ, తమ పరిశోధన ఫలితాలను ఒకరికొకరు పంచుకున్నారు. లాభాపేక్ష కోసం రహస్యాలు పాటించడం కాకుండా, పరిశోధనా ప్రయోజనాల కోసం (ఓపెన్ సైన్స్/ప్రజాసైన్స్ కోసం) పంచుకున్నారు. లిన్-4 జన్యువు, లిన్-14ను అడ్డుకోవడం ద్వారా కాకుండా, ప్రోటీన్ ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా పనిచేస్తుందని, కురచ ఆర్.ఎన్.ఏ ల పాత్ర ఇందులో ఉందని వారిద్దరూ కనుగొన్నారు. జన్యు నియంత్రణకు సంబంధించిన ఇది ఒక సరికొత్త విషయం. ఈ అధ్యయనాలు, 1993లో 'సెల్' పత్రికలో ప్రచురింపబడ్డాయి. అంబ్రోస్ 2001లో ఈ కురచ ఆర్.ఎన్.ఏ లకే 'మైక్రో ఆర్.ఎన్.ఏ' అనే పేరు పెట్టాడు.

కానీ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అంబ్రోస్ 1992లో హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి రాజీనామా చేశాడు (1984 నుండి అక్కడే పనిచేస్తున్న ఆయన, కొనసాగడానికై చేసుకున్న దరఖాస్తును తిరస్కరించడంతో ఆయన రాజీనామా చేశాడు). ఆ తర్వాత డార్ట్ మౌత్ కాలేజీలో, మసాచుసెట్స్ యూనివర్సిటీలో చేరి తన జీవితంలో తరువాత అధ్యాయాన్ని ప్రారంభించాడు. అంబ్రోస్ స్వయంగా ప్రయోగాలు చేయడానికి ఆసక్తి చూపేవాడని ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు అంటారు. ముఖ్య శాస్త్రవేత్తలు సాధారణంగా పరిపాలనా అంశాల మీదా, నిధుల మీద శ్రద్ధ పెడుతూ ఉంటారు. కానీ అంబ్రోస్‌కు ప్రయోగశాలలో ప్రత్యక్షంగా ఉండి పని చేయడం మీద ఎక్కువ ఆసక్తి. పరిశోధనలను ఉమ్మడిగా అందరితో కలిసి పంచుకోవాలనే ఆయన స్వభావమే హార్వర్డులో చాలామందికి బహుశా సరిపడకపోయి ఉండవచ్చు. అందుకే ఆయన కొనసాగింపును తిరస్కరించి ఉంటారని చాలామంది భావిస్తారు.

కీలకంగా మారుతున్న జన్యు నియంత్రణలు

అంబ్రోస్, రూవ్‌కున్ లు తమ కొత్త ఆవిష్కరణలను వెల్లడించినప్పుడు చాలామంది అప్పట్లో పట్టించుకోలేదు. బహుశా అది ప్రత్యేక సందర్భంలో తప్ప, మిగిలిన సంక్లిష్ట జీవులకు అది వర్తించదని సి.ఎలిగాన్స్ అనుకున్నారు. 2000 సంవత్సరంలో రూవ్‌కున్ బృందం ఇంకో మైక్రో ఆర్.ఎన్.ఏ (లెట్ 7)ను కూడా కనుగొన్నది. అది జంతు ప్రపంచంలో విస్తతంగా వ్యాపించి ఉన్నట్టు కూడా కనుగొన్నారు. ఇప్పుడిక శాస్త్ర ప్రపంచంలో ఇది పెద్ద ఆసక్తిని రేకెత్తించింది. ఆ తర్వాతి సంవత్సరాలలో, వివిధ జంతు జాతుల్లో వందలాది రకాల మైక్రో ఆర్.ఎన్.ఏ లను కనుగొన్నారు.

మొదట్లో ఈ మైక్రో ఆర్.ఎన్.ఏ లు ప్రోటీన్ ఉత్పత్తి ప్రక్రియలను మాత్రమే నిరోధిస్తాయని, మెసెంజర్ ఆర్.ఎన్.ఏ ల స్థిరత్వానికి, పెద్దగా అడ్డంకి ఉండదని అనుకున్నారు. కానీ 2005లో, అమీ పాస్కినెల్లి ప్రయోగశాల ద్వారా ప్రచురింపబడిన ఒక ముఖ్య పరిశోధనా పత్రంలో కొన్ని మైక్రో ఆర్‌ఎన్‌ఏలు (లెట్ 7, లిన్ 4) మెసెంజర్ ఆర్.ఎన్.ఏ లను, త్వరితంగా బలహీన పరుస్తాయని వెల్లడయింది. ఈ విధంగా మైక్రో ఆర్.ఎన్.ఏ ల రెండు విధాలైన జన్యు వ్యక్తీకరణల (నిరోధించడం, బలహీన పరచడం), ద్వారా జీవకణంలో ప్రోటీన్ల ఉత్పత్తిని గట్టిగా నియంత్రిస్తాయని అర్థమైంది.

మైక్రో ఆర్‌ఎన్‌ఏలు జీవ సామ్రాజ్యంలోని అన్ని జంతువులలో, అన్ని వృక్షాలలో, వైరస్‌లలో ఉంటాయి. అవి వృక్షాల పెరుగుదలను, ఒత్తిళ్లకు అవి చూపే స్పందనలను నియంత్రిస్తూ ఉంటాయి. ఏబ్‌స్టన్ బార్ వైరస్ లాంటి వైరస్‌లు, రోగ నిరోధక శక్తిని వమ్ము చేయడానికి, జన్యు వ్యక్తీకరణల ప్రక్రియలనే వాడుకుంటాయి.

జంతువుల అభివృద్ధి క్రమాలను అధ్యయనం చేసే ఒక జీవశాస్త్ర విభాగం ఉంది. ఇందులో మైక్రో ఆర్.ఎన్.ఏ లు ఏ విధంగా నియంత్రిస్తాయి? అనే అంశానికంటే, నియంత్రణ ప్రక్రియలు ఏ సమయాలలో ముందుకు వస్తాయి? అనే ప్రశ్న కీలకం. ఒక రకం ఏలిక పాము (సి ఎలిగాన్స్)లో, పెరుగుదల సమయంలో ఈ మైక్రో ఆర్.ఎన్.ఏ లు పనిచేస్తాయి. క్షీరదాలలో కండరాలు రూపొందే సమయంలో కొన్ని రకాల మైక్రో ఆర్.ఎన్.ఏ లు (ఎమ్.ఐ.ఆర్ 1, ఎమ్.ఐ.ఆర్ 133), నాడీ కణజాలాలు ఏర్పడే సమయంలో మరికొన్ని మైక్రో ఆర్.ఎన్.ఏ లు (ఎమ్.ఐ.ఆర్ 9) పనిచేస్తాయి. తల్లి పాలలో కూడా ఈ మైక్రో ఆర్.ఎన్.ఏ లు ఉన్నాయి. ఎదుగుదల మార్పులలోనే కాకుండా, జీవ ప్రక్రియలలో కూడా మైక్రో ఆర్.ఎన్.ఏ ల పాత్ర ఉంది. జీవ కణాలకు దెబ్బ తగిలితే వచ్చే ఇన్ఫ్లమేషన్ అనే ప్రక్రియలో, స్పందనలలో, వాటి నియంత్రణలో మైక్రో ఆర్.ఎన్.ఏ లు (ఎమ్.ఐ.ఆర్ 146ఎ, ఎమ్.ఐ.ఆర్ 155) ఉన్నాయి. కొలెస్ట్రాల్‌ను నియంత్రించే మైక్రో ఆర్.ఎన్.ఏ (ఎమ్.ఐ.ఆర్ 33) మరొకటి ఉంది. అంటే దీని అర్థం ఏమిటంటే, మైక్రో ఆర్.ఎన్.ఏ లు సరిగా పని చేయకపోయినా, అసలు లోపించినా జీవుల ఎదుగుదలలో అనేక అపసవ్యతలు ఏర్పడతాయి. ఆటో ఇమ్యూన్ జబ్బులు, మెటబాలిక్ సిండ్రోమ్, గుండె జబ్బులకు కారణం కూడా ఇందులో ఉంది.

> **ఈ పరిశోధనలన్నీ వైద్య, ఔషధ రంగాలలో మెరుగైన వైద్యాలపై ఎన్నో ఆశలు రేపుతున్నాయి. క్యాన్సరు, గుండె జబ్బులు, నరాల జబ్బులకు కొత్త వైద్యాలు ఆవిష్కృతం కానున్నాయి. జబ్బులకు కారణమయ్యే మైక్రో ఆర్.ఎన్.ఏ లను స్తంభింపచేయడం, మంచి మైక్రో ఆర్.ఎన్.ఏ లను స్థిరపరచడం లాంటి వ్యూహాలతో ఈ వైద్యాలు ఉండనున్నాయి. ఉదాహరణకు క్యాన్సర్ వైద్యంలో లెట్ 7 అనే మైక్రో ఆర్.ఎన్.ఏ నకలును ప్రవేశ పెడితే, అవి క్యాన్సర్ కణాలను అణిచివేస్తాయి. అలాగే కొన్ని క్యాన్సర్ ప్రేరేపక మైక్రో ఆర్.ఎన్.ఏ (ఎమ్.ఐ.ఆర్ 21) లను అడ్డుకుంటే కణితులు పెరగకుండా నిరోధించవచ్చు. కొన్ని మైక్రో ఆర్.ఎన్.ఏ లకు గుండె కండరాలను (ఎమ్.ఐ.ఆర్ 208ఎ, ఎమ్.ఐ.ఆర్1) నియంత్రించే శక్తి, తద్వారా హార్ట్ ఫెయిల్యూర్‌ను నియంత్రించే శక్తి ఉంటాయి. నాడులను చైతన్యవంతం చేసే కొన్ని మైక్రో ఆర్.ఎన్.ఏ లు, నాడులను చైతన్యవంతం చేసి, నాడీ వ్యవస్థ జబ్బులకు పరిష్కారం చూపగలుగుతాయి.**

ప్రయోజనాలు - అవకాశాలు

ఈ పరిశోధనలన్నీ వైద్య, ఔషధ రంగాలలో మెరుగైన వైద్యాలపై ఎన్నో ఆశలు రేపుతున్నాయి. క్యాన్సరు, గుండె జబ్బులు, నరాల జబ్బులకు కొత్త వైద్యాలు ఆవిష్కృతం కానున్నాయి. జబ్బులకు కారణమయ్యే మైక్రో ఆర్.ఎన్.ఏ లను స్తంభింపచేయడం, మంచి మైక్రో ఆర్.ఎన్.ఏ లను స్థిరపరచడం లాంటి వ్యూహాలతో ఈ వైద్యాలు ఉండనున్నాయి. ఉదాహరణకు క్యాన్సర్ వైద్యంలో లెట్ 7 అనే మైక్రో ఆర్.ఎన్.ఏ నకలును ప్రవేశ పెడితే, అవి క్యాన్సర్ కణాలను అణిచివేస్తాయి. అలాగే కొన్ని క్యాన్సర్ ప్రేరేపక మైక్రో ఆర్.ఎన్.ఏ (ఎమ్.ఐ.ఆర్ 21) లను అడ్డుకుంటే కణితులు పెరగకుండా నిరోధించవచ్చు. కొన్ని మైక్రో ఆర్.ఎన్.ఏ లకు గుండె కండరాలను (ఎమ్.ఐ.ఆర్ 208ఎ, ఎమ్.ఐ.ఆర్1) నియంత్రించే శక్తి, తద్వారా హార్ట్ ఫెయిల్యూర్‌ను నియంత్రించే శక్తి ఉంటాయి. నాడులను చైతన్యవంతం చేసే కొన్ని మైక్రో ఆర్.ఎన్.ఏ లు, నాడులను చైతన్యవంతం చేసి, నాడీ వ్యవస్థ జబ్బులకు పరిష్కారం చూపగలుగుతాయి.

వైద్య పరీక్షలలో కూడా మైక్రో ఆర్.ఎన్.ఏ పాత్రపై పరిశోధనలు జరుగుతున్నాయి. రక్తం, మూత్రం లాంటి శరీర ద్రవాలలో ఉన్న మైక్రో ఆర్.ఎన్.ఏ లు, స్థిరత్వంతో ఉంటాయి. కాబట్టి తొలి దశలోనే జబ్బులను కనుక్కోవడానికి, ఉపయోగపడవచ్చు. ప్రొస్టేట్ క్యాన్సర్ (ఎమ్.ఐ.ఆర్ 141), లివర్‌లో జబ్బులు (ఎమ్.ఐ.ఆర్121) కనుక్కోవడానికి ఆ యా మైక్రో ఆర్.ఎన్.ఏ లలో వచ్చే మార్పులు ఉపయోగపడవచ్చు.

వివక్షల పట్ల ఆందోళన

మైక్రో ఆర్.ఎన్.ఏ పరిశోధనలలో, తగు పాత్ర వహించిన మరి కొందరు పరిశోధకులను నోబెల్ కమిటీ విస్మరించిందన వచ్చు. డేవిడ్ బౌల్ కొంబ్ పేరును నోబెల్ గ్రహీత వెంకీ రామకృష్ణన్ ప్రస్తావించాడు. వృక్షాలలో ఇటువంటి జన్యు పరిణామాలను (జీన్ సైలెన్సింగ్) మొట్టమొదట ప్రకటించింది బౌల్ కొంబ్ ప్రయోగశాలే. అంబ్రోస్, రూవ్‌కున్ లతో కలసి 2008 లస్కర్ అవార్డును బౌల్ కొంబ్ పంచుకున్నాడన్న విషయం గమనించదగ్గది. అమీ పాస్కినెల్లి 2005లో ప్రచురించిన పత్రం మైక్రో ఆర్.ఎన్.ఏ ల పాత్ర గురించిన అవగాహననే మార్చివేసింది. నోబెల్ అవార్డు ప్రకటనలో 1993లో ఆంబ్రోస్ రాసిన ఒక సైంటిఫిక్ పేపర్‌ను ఉటంకించారు. ఆ పేపర్ రచయితలలో ఉన్న మొదటి పేరు రోసాలిండ్ లీ. ఆమె అంబ్రోస్ భార్య కూడా. వీరందరూ, మైక్రో ఆర్.ఎన్.ఏ పరిశోధనలలో విడదీయరాని భాగస్వాములు. కానీ వీరినెవరినీ నోబెల్ కమిటీ గుర్తించలేదు.

చరిత్రలో మహిళా శాస్త్రవేత్తల కృషిని చాలా కాలంగా చిన్న చూపు చూస్తూనే ఉన్నారు. ఉదాహరణకు డి.ఎన్.ఏ పరిశోధనలకు 1962లో వచ్చిన నోబెల్ బహుమతిలో రోసాలిన్ ఫ్రాంక్లిన్ పేరు లేదు. అలాగే వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి 1993లో జన్యు పరిశోధనలు (స్ప్లిట్ జీన్) చేసిన రిచర్డ్ రాబర్ట్స్, ఫిలిప్ షార్ప్ లకు ఇచ్చారు. కానీ వీరితో పాటుగా, కీలకమైన కృషి చేసిన లూయిస్ చౌ, సారా లావి అనే స్వతంత్ర శాస్త్రవేత్తలకు రావాల్సిన గుర్తింపు రాలేదు.

ఈ విధంగా మహిళా శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతులలో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం చాలా కాలంగా జరుగుతూనే ఉంది. 1901-2024 మధ్య 13 మంది మహిళా శాస్త్రవేత్తలకు మాత్రమే వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. విజ్ఞాన శాస్త్రాలలో మొత్తం 653 మందికి నోబెల్ బహుమతి వస్తే, అందులో మహిళలు 65 మంది మాత్రమే. శ్వేత జాతి పురుషుల పట్ల వ్యవస్థాపరంగానే ఉన్న మొగ్గు ఇందులో కనపడుతుంది. మరీ ముఖ్యంగా స్టెమ్ రంగాలలో ఇది స్పష్టం. ఈ అసమానతలను నోబెల్ కమిటీ కూడా పెంచి పోషిస్తున్నట్లు అవుతున్నది. అయితే ఈ స్పృహ పెరుగుతోంది. సైన్స్‌లో జెండర్, జాతి వివక్షలు వున్నాయని అందరూ గమనించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది

(స్వేచ్ఛానువాదం)

★

అంతర్జాతీయం

75 సంవత్సరాల చైనా!

సత్య

చైనా 2024 అక్టోబరు ఒకటి నుంచి ఏడు వరకు 75 సంవత్సరాల కమ్యూనిస్టు పాలన ఉత్సవాలు జరుపుకున్నది. మన దేశం రెండు సంవత్సరాల క్రితమే ఈ ఉత్సవాలను జరుపుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ భారత ప్రపంచాధిపత్యం గురించి గొప్పగా చెప్పుకొచ్చారు. సాధిస్తే సంతోషమే. కానీ వాస్తవ పరిస్థితే వేరుగా వుంది.

'బిజినెస్ టుడే' పత్రిక కమ్యూనిస్టులది కాదు. 2024 ఆగస్టు 25న గత రెండు దశాబ్దాల్లో భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు ఎలా పనిచేసిందీ వివరిస్తూ ఒక విశ్లేషణ చేసింది. దానిలో ఉన్న కొన్ని వివరాల సారం ఇలా ఉంది. 1980లో చైనా తలసరి జిడిపి 307 డాలర్లు కాగా దాదాపు దానికి రెండు రెట్లు ఎక్కువగా 582 డాలర్లు భారత్‌లో ఉంది. 2024లో అది తారుమారై (పిపిపి పద్ధతిలో) 25,01510,123 డాలర్లుగా ఉంది. ఐఎంఎఫ్ సమాచారం మేరకు ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఏడాది చైనా జిడిపి విలువ 18.53 లక్షల కోట్ల డాలర్లు. 1980లో 30300 కోట్ల డాలర్లుగా ఉన్నది. ఈ కాలంలో 61 రెట్లు పెరిగింది. భారత్ 18600 కోట్ల డాలర్ల నుంచి 21 రెట్లు మాత్రమే పెరిగి 3.93 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. మోడీ ఏలుబడి పదేళ్లలో 2.04 లక్షల కోట్ల నుంచి 3.93 లక్షల కోట్ల డాలర్లకు పెరగ్గా చైనాలో 10.5 నుంచి 18.53 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం చైనా రుణభారం జిడిపిలో 88.6 శాతం కాగా భారత్‌ది 82.5 శాతం. 1995లో చైనా రుణం 21.6 శాతం కాగా భారత్‌ది 71 శాతం. యుపిఎ పాలనా కాలంలో రుణం 84.9 నుంచి 67.1 శాతానికి తగ్గితే మోడీ ఏలుబడిలో అది 82.5 శాతానికి పెరిగింది. ప్రపంచ ఎగుమతుల్లో చైనా వాటా 2023లో మూడున్నర లక్షల కోట్ల డాలర్లు లేదా 14 శాతం ఉంది. అదే భారత్ వాటా కేవలం 0.78 లక్షల కోట్ల డాలర్లు మాత్రమే అని మెకెన్సీ నివేదిక పేర్కొన్నది.

"ప్రపంచాధిపత్యం గురించి మరచిపోండి, భారత్ సమీప భవిష్యత్‌లో చైనాను అందుకోలేదు" అనే శీర్షికతో 2023 ఆగస్టు 18వ తేదీన హాంకాంగ్ నుంచి వెలువడే సౌత్ చైనా మోర్నింగ్ పోస్ట్ అనే పత్రిక ఒక విశ్లేషణ ప్రకటించింది. దానిలో ఉటంకించిన, వెల్లడించిన అభిప్రాయాల సారం ఇలా ఉంది. భారత్ గురించి సానుకూలంగా చెబుతున్న అంచనా ప్రకారం చైనా (57 లక్షల కోట్ల డాలర్లు) తరువాత అమెరికా (51.5 లక్షల కోట్ల డాలర్లు)ను వెనక్కు నెట్టి భారత్ (52.5 లక్షల కోట్ల డాలర్లు) రెండవ స్థానం సంపాదించటానికి 50 సంవత్సరాలు పడుతుంది. భారత్ ప్రపంచాధిపత్యం గురించి నరేంద్రమోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చెప్పారు. కానీ గత తొమ్మిది సంవత్సరాలుగా ఆయన చెప్పిన పథకాలు కాగితాల మీదే ఉన్నాయి. భారత జిడిపి వాస్తవ వృద్ధి రేటు 2040 వరకు ఏటా 8 శాతం, తరువాత 5శాతం వంతున వృద్ధి చెందితే ఇదే కాలంలో అమెరికా వృద్ధి రేటు రెండు శాతమే ఉంటే అమెరికాను అధిగమించటానికి 2073 వరకు భారత్ ఆగాలని కొలంబియా విశ్వవిద్యాలయ ఆర్థికవేత్త అరవింద్ పనగారియా చెప్పారు. ఇవన్నీ రానున్న 50 ఏళ్లలో ఇలా లేదా అలా జరిగితే అన్న షరతుల మీద చెప్పినవే. 2000 సంవత్సరంలో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో భారత వాటా ఒకశాతం కాగా చైనా 7 శాతంతో ఉంది. అదే 2022 నాటికి 331 శాతాలతో ఉన్నాయి. ప్రపంచ ఎగుమతుల్లో రెండు 15 శాతాలతో ఉన్నాయి.

"భారత్ నూతన చైనా కాదు (ఇంకా)" అనే శీర్షికతో అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ 2024 మే 8న ఒక విశ్లేషణ రాసింది. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న భారత ఆర్థిక వ్యవస్థ పైకి లేస్తుందా అన్న ప్రశ్నతో ప్రారంభించి అనేక మంది అమెరికా కార్పొరేట్లు ఆ విధంగా ఆలోచిస్తున్నారని అయితే ఇది అరగ్లాసు నిండిన కథ మాత్రమే అని వ్యాఖ్యానించింది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ఇతర సంస్థలు, కొందరు ఆర్థికవేత్తలు పేర్కొన్న పురోగతి అంకెలు, అంచనాలను పేర్కొంటూ ఇదంతా నిండిన అర గ్లాసు గురించిన పొగడ్తలుగా పేర్కొంటూ ఇతర దేశాలతో పోల్చితే పనితీరు చాలా తక్కువగా ఉన్నట్లు వ్యాఖ్యానించింది.

> **ఒక దేశ సత్తాను విశ్లేషించేటపుడు జనాభా ఎందరని కాదు, కార్మికశక్తి నాణ్యత ఎంత అన్నది ముఖ్యం. చైనా కార్మిక శక్తి ఉత్పాదకత ఎక్కువ. చైనాలో రెండున్నర శాతం పోషకాహార లేమితో ఉంటే భారత్‌లో 16.3 శాతం ఉన్నారు.**

భారత తలసరి జిడిపి అమెరికాతో పోలిస్తే 30 వంతు, చైనాతో 12వ వంతు, ఇప్పుడున్న వృద్ధిరేటు ప్రకారం అమెరికా తలసరి జిడిపిలో నాలుగో వంతుకు చేరాలంటే భారత్‌కు 75 సంవత్సరాలు పడుతుందని ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త ఇందర్‌మిత్ గిల్ అంచనా వేశారు. ఇది జరుగుతుందనే గ్యారంటీ కూడా లేదు. ఇండోనేషియా తలసరి జిడిపి 5,270 డాలర్లను చేరుకోవటానికే భారత్‌కు దశాబ్దాలు పడుతుంది.

భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందని చెబుతున్నదానిని బుర్రలకు ఎక్కించుకొనే ముందు ఇబ్బందికరమైన నాలుగు వాస్తవాలు ఉన్నాయని తెలుసుకోవాలి. మొదటిది, 1990 దశకంలో భారత్‌లో పెరుగుతున్న యువ జనాభాతో ఆర్థిక సరళీకరణ విధానం ఒక "ఆర్థిక అద్భుతాన్ని" సృష్టిస్తుందని విశ్లేషకులు గొప్పగా చెప్పారు. అమెరికాలో భారత్‌ను ఎంతో ఆలోచనాత్మకంగా విశ్లేషించే జర్నలిస్టుల్లో ఒకరైన ఫరీద్ జకారియా ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో రాసిన వ్యాసంలో 2006లో తాను కూడా అలాంటి భావానికి లోనైనట్లు ప్రస్తావించారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వేచ్ఛా మార్కెట్ ప్రజాస్వామ్యంగా భారత్‌ను అప్పుడు దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వర్ణించింది, త్వరలో భారత ఆర్థిక వ్యవస్థ చైనాను దాటిపోతుందని నాటి భారత వాణిజ్య మంత్రి చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినప్పటికీ అద్భుతం జరగలేదని జకారియా చెప్పారు. రెండవది, గత రెండు సంవత్సరాలలో అసాధారణ వృద్ధితో



భారత్ ప్రపంచ ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల క్లబ్‌లో చేరినప్పటికీ చైనాతో పోల్చితే చాలా చిన్నది. మూడవది, సైన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్ర విద్యార్థులు భారత్ కంటే చైనాలో రెండు రెట్లు ఎక్కువ ఉన్నారు. పరిశోధన అభివృద్ధికి జిడిపిలో భారత్ 0.7 శాతం ఖర్చు చేస్తుండగా చైనాలో రెండు శాతం ఉంది. ప్రపంచంలోని ఇరవై పెద్ద టెక్ కంపెనీలలో నాలుగు చైనాలో ఉన్నాయి. భారత్‌లో ఒక్కటి కూడా లేదు. ఐదవ తరం మౌలిక సదుపాయాల్లో సగం ఒక్క చైనాయే ఉత్పత్తి చేస్తోంది. భారత్‌లో ఒక్క శాతమే ఉంది. కృత్రిమ మేధ ప్రపంచ పేటెంట్లలో చైనా 65 శాతం కలిగి ఉండగా భారత్ వాటా మూడు శాతమే. నాలుగవది, ఒక దేశ సత్తాను విశ్లేషించేటపుడు జనాభా ఎందరని కాదు, కార్మికశక్తి నాణ్యత ఎంత అన్నది ముఖ్యం. చైనా కార్మిక శక్తి ఉత్పాదకత ఎక్కువ. దుర్భర దారిద్ర్యాన్ని చైనా పూర్తిగా నిర్మూలించింది. చైనాలో రెండున్నర శాతం పోషకాహార లేమితో ఉంటే భారత్‌లో 16.3 శాతం ఉన్నారు. పిల్లల్లో పోషకాహార లేమి ఎక్కువగా ఉన్న దేశాలలో భారత్ ఒకటని ఐరాస నివేదిక చెప్పింది. 1950-51లో మన ఆహారధాన్యాల ఉత్పత్తి 51 మిలియన్ టన్నులు కాగా ఇప్పుడు 329 మి.టన్నులకు పెరిగింది. అదే చైనాలో 113 నుంచి 695 మిలియన్ టన్నులకు పెరిగింది. రెండు దేశాల జనాభా ఒక్కటే. ఎక్కడ జనాల కడుపు నిండుతున్నట్లు ?

★

కవిత్వం

శాంతి పావురం!

మొదలు మరచిన పోరాటం
చిలవలు పలవలై అంతానికే పంతం అంటోంది
ప్రతీకారాలు, అహంకారాలు నాటితే యుద్ధాలే
మొలకెత్తుతాయి
ఆయుధాలు పండించటం మొదలైనప్పుడే
నక్కినక్కి చూస్తున్న యుద్ధం కళ్ళు మెరిశాయి
బాలిస్టిక్ క్షిపణే నేటి భగవంతుడయ్యింది
మింగ మెతుకు లేకపోయినా
మీసాలకు మిస్సైల్స్ కావాల్సొస్తున్న రోజులివి
మారణహోమాలిప్పుడు మానవకళ్యాణాల్లా
రొమ్ము విర్చుకు తిరుగుతుంటే
నింగి నల్లగా నేల ఎర్రగా ఎదురుపడి
శాంతి గురించి దెబ్బలాడుకుంటున్నాయి
తెల్లపావురాల కువకువల కంటే, రాబందుల
రెక్కల చప్పుడే ఆధిపత్యాల అధిపతులకు
కర్ణపేయంగా వున్న పోయేకాలంలాంటి
గడ్డు కాలమిది
పాడెక్కే పెద్ద శవాలు చూస్తుంటే, విశ్వశాంతి
మున్ముందు చీకటి గదిలో లేని నల్లపిల్లి
అవుతుందేమోనన్పిస్తుంది!
ఆధిపత్యాలు, అవకాశవాదులు,ఆయుధా
లమ్ముకొనేవాళ్ళు, వెరసి మంటలు ఆరకుండా
యథాశక్తి మాటలు పేలుస్తున్న యుద్ధభూమిలో
మృత్యుపొగల మధ్య తెల్లమేఘం లాంటి
శాంతిపావురం ఆలివ్ కొమ్మ నోట కరుచుకుని
రెక్కలల్లాడిస్తూ ఏ మూలనుండైనా
ఎగిరొస్తుందని చిన్న ఆశ!

- భీమవరపు పురుషోత్తమ్
సెల్ : 9949800253

అరుదైన 15 కేజీల సీతాలు చేప లభ్యం

ప్రజాశక్తి - కలిదిండి (ఏలూరు జిల్లా)

చేపల చెరువుల్లో అరుదుగా లభ్యమయ్యే సీతాలు చేప బుధవారం వలలో చిక్కింది. మండలంలోని ఎస్ఆర్పి.అగ్రహారానికి రైతు నల్లగోపుల చలపతి(నాని) చెరువులో ఈ చేప దొరికింది. బరువు 15 కేజీలు ఉందని ఆయన తెలిపారు. మార్కెట్లో దీని ఖరీదు రూ.ఆరు వేలు వరకూ ఉండొచ్చని అంటున్నారు.

మరో గుర్ల కానివ్వొద్దు ..

- చంపావతి నదిలోకి వ్యర్థాలు
- వాడుక నీరూ అందులోకే..
- రోగాలకు ప్రధాన కారణం ఇదేనా?
- ఆరు మండలాల్లో ఇదే పరిస్థితి

ప్రజాశక్తి- డెంకాడ, నెల్లిమర్ల, భోగాపురం (విజయనగరం జిల్లా)

చంపావతి నదీ పరివాహక ప్రాంతాల్లోని వాడుక నీరు, వ్యర్థాలు పెద్ద ఎత్తున నదిలో కలిసిపోవడంతో నీరు కలుషితమవుతోంది. దీంతో, చంపావతి నది నుంచి రక్షిత మంచినీటి పథకాల ద్వారా గ్రామాలకు వెళ్తున్న తాగునీరు విషపూరితమవుతోంది. దీంతో, గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇటీవల గుర్లలో ప్రబలిన డయేరియాకు కూడా నీటి కలుషితం కారణమని తేలింది. దీంతో, తాగు నీటి కోసం నదులపై ఆధారపడుతున్న పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చంపావతి నదిని ఆనుకుని ఉన్న నెల్లిమర్ల, గుర్ల, డెంకాడ, పూసపాటిరేగ, గజపతినగరం, మెంటాడ మండలాల్లోని పలు గ్రామాలు నుంచి వచ్చే వ్యర్థాలు నేరుగా నదిలో కలుస్తుండడంతో నీరు కాలుష్యం అవుతోంది. ఈ నీటిని తాగిన వారు రోగాల బారిన పడుతున్నారు. చంపావతి నది నుంచి వందలాది గ్రామాలకు తాగునీటిని సరఫరా అవుతోంది. నది కలుషితం కావడం, గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయకపోవడంతో పరిస్థితి అదుపు తప్పుతోంది.

డెంకాడ మండలంలో 50 గ్రామాలకు ఆ నీరే..

చంపావతి నదీ పరివాహక ప్రాంతంలోని కె.ముంగినాపల్లి సమీపంలోని విజయనగరం డంపింగ్ యార్డ్ నదికి ఆనుకొని ఉంది. విజయనగరం మున్సిపాల్టీ నుంచి వచ్చిన వ్యర్థాలన్నీ ఇక్కడే డంపింగ్ చేసేవారు. ప్రస్తుతం విజయనగరం నుంచి వెలువడుతున్న వ్యర్థాలను ఆ ప్రాంతానికి తరలించకపోయినా గతంలో తరలించిన వ్యర్థాలు అక్కడే నిల్వ ఉండిపోవడం వల్ల అవి వర్షాకాలంలో చంపావతి నదిలో కలిసిపోతున్నాయి. పక్కనే ఉన్న ముంగినాపల్లి గ్రామంలో తాగునీరు కలుషితమై ఆ గ్రామంలోని వారు వ్యాధులకు గురవుతున్నారు. ఈ విషయంలో సిపిఎం ఆధ్వర్యంలో అనేకసార్లు పోరాటాలు చేశారు. వర్షం వస్తే ఈ డంపింగ్ యార్డ్‌లోని నిరంతరం వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయి. నదిలోని తాగునీరు బోర్లు అన్నీ కలుషితమవుతున్నాయి. ఈ నది నుంచే డెంకాడ మండలంలో సుమారు 50 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారు. భోగాపురం మండలానికి కూడా ఈ నది నుంచే తాగునీరు సరఫరా చేస్తున్నారు. డి.కొల్లాం, చొల్లంగిపేట, గుణుపూరుపేట, గుణుపూరు, డెంకాడ, సింగవరం, నాతవలస గ్రామాల నుంచి వస్తున్న వ్యర్థాలు మురుగు కాలువల ద్వారా నేరుగా నదిలో కలిసిపోతున్నాయి. ఈ పంచాయతీల డంపింగ్ యార్డులు కూడా చంపావతి నది పక్కనే ఉన్నాయి. చంపావతి నది కలుషితం అవ్వడం వల్లే రోగాలు వస్తున్నాయని అనేకసార్లు ప్రజలు ఆందోళన చేసినా ప్రయోజనం లేకపోయింది. తాజాగా గుర్లలో డయేరియా మరణాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. గుర్ల సమీపంలో చంపావతి నది కలుషితంపై దృష్టి పెట్టారు. ఆ ప్రాంతమే కాకుండా నది పరివాహక ప్రాంతాలన్నింటిపైనా దృష్టి పెట్టి చంపావతి నది కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, గుర్ల వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నగర పంచాయతీ వ్యర్థాలూ నదిలోకే..

నెల్లిమర్ల : చంపావతి నది పరివాహక ప్రాంతాలు మొయిద నారాయణ పట్నం, జరజాపుపేట, నెల్లిమర్ల, సారిపల్లి గ్రామాల్లో వ్యర్థాలు చంపావతి నదిలో కలసి నీటిని కలుషితం చేస్తున్నాయి. కోళ్ల వ్యర్థాలు, వాటర్ పేకెట్లు, మద్యం బాటిళ్లు, మురుగు నీరు నదిలో కలుస్తున్నాయి. ఈ నది నీటిని వేలాది మంది తాగు నీటి కోసం ఉపయోగిస్తున్నారు.

డయేరియా వచ్చేంత వరకు స్పందించరా?

భోగాపురం : మండలంలోని ముంజేరు గ్రామంలో మురుగు నీరు రోడ్డు పైనుంచే ప్రవహిస్తోంది. దీంతో, సమీప ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఇరు గ్రూపుల మధ్య కాలువ వివాదం ఉండడంతో ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు తేల్చలేకపోయారు. గ్రామంలోని ఆయా ఇళ్ల వద్ద నుంచి వస్తున్న మురుగు నీరు కాలువలోకి నిల్వ ఉండిపోతోంది. అనంతరం ఆ నీరు ముక్కాం వెళ్లే రహదారి మీద నుంచి ప్రవహిస్తోంది. దాని పైనుంచే వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, గ్రామస్తులు రాకపోకలు చేస్తున్నారు. కుళాయిలు కూడా కాల్వకు ఆనుకొని ఉండడంతో అక్కడే తాగునీటిని పట్టుకుంటున్నారు. మరో గుర్లలా కాకముందే కాలువ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏపిఎస్‌పిడిసిఎల్‌కు జాతీయ అవార్డు

- పనితీరు అంశంలో ద్వితీయ స్థానం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్)కు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఈనెల 22, 23వ తేదీల్లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో భాగంగా డిస్కమ్‌ల పనితీరు అంశంలో జాతీయ స్థాయిలో ఏపీఎస్పీడీసీఎల్ రెండవ ర్యాంకు సాధించినట్లు సదస్సు తీర్మానించింది. ఈ మేరకు బుధవారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తరపున సంస్థ డైరెక్టర్, ప్రాజెక్ట్స్ (ఎఫ్ఎసి) పి.అయూబ్ ఖాన్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఛైర్మన్, కేంద్ర ఇంధనశాఖ మాజీ కార్యదర్శి అనిల్ రజ్దాన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఏపీఎస్పీడీసీఎల్ రెండవ ర్యాంకును సాధించడం పట్ల సంస్థ ఉద్యోగులు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎండీ సంతోష రావు మాట్లాడుతూ ఈ అవార్డు స్ఫూర్తితో సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అత్యుత్తమ పనితీరు ద్వారా సంస్థ మరెన్నో అవార్డులను సాధించాలని అభిలషించారు.

ఇసుకాసుర హస్తం

- తండ్రీకొడుకులు మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఇసుకాసురుల దాహానికి రెండు నిండు ప్రాణాలు బలయ్యాయి. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ఢీ కొని తండ్రీ కొడుకులు మృతి చెందగా మహిళకు తీవ్ర గాయాలైన విషాద ఘటన బుధవారం రాత్రి శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని దొమ్మరపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే.. తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన కంచి రాజేంద్ర(35) తన భార్య గురవమ్మ(35), కుమారుడు చైతన్య(5)తో కలిసి బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో శ్రీకాళహస్తి పట్టణానికి సొంత పనుల నిమిత్తం వెళ్ళాడు. ఈ క్రమంలో పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో దొమ్మరపాలెం వద్ద ఇసుక ట్రాక్టర్ ఎదురుగా ఢీకొంది. ఈ ఘటనలో రాజేంద్ర, ఆయన కుమారుడు చైతన్య ప్రమాదస్థలిలోనే మృతి చెందగా, భార్య గురవమ్మ తీవ్రంగా గాయపడింది. మృతదేహాలను రూరల్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ గురవమ్మను చికిత్స నిమిత్తం ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇసుక ట్రాక్టర్‌ను అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

తిరుపతి- కాచిగూడ స్పెషల్ రైళ్లు రద్దు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: దీపావళి పర్వదినం సందర్భంగా కాచిగూడ - తిరుపతి స్పెషల్ తిరుపతి - కాచిగూడ స్పెషల్ రైలు ప్రయాణికుల ఆదరణ లేకపోవడంతో రద్దు చేసినట్టు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో ఏ.శ్రీధర్ పేర్కొన్నారు. ఈనెల 29, నవంబర్ 5, 12వ తేదీల్లో కాచిగూడ - తిరుపతి (07063) స్పెషల్ రైలును రద్దు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ రైలు కాచిగూడ నుంచి ఆయా తేదీల్లో రాత్రి 10.30కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.10 నిమిషాలకు తిరుపతి చేరుకుంటుందని, అయితే ప్రయాణికులకు ఇది సౌకర్యంగా లేకపోవడం వల్ల టికెట్ బుకింగ్ చేసుకోలేదని తెలిపారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి - కాచిగూడ (07064) ఈనెల 30న నవంబర్ 6, 13వ తేదీల్లో ఈ స్పెషల్ రైలు బయలుదేరనుందని, వీటిని కూడా రద్దు చేసినటు పేర్కొన్నారు. 'దానా' తుఫాన్ ప్రభావంతో తూర్పుకోస్తా, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలోని వివిధ మార్గాల్లో మొత్తం 41 రైళ్లను రద్దు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. ఒడిశా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు పలు రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేస్తున్నట్టు సీపీఆర్ఎ శ్రీధర్ తెలిపారు. ప్రధానంగా రద్దయిన రైళ్లలో సికింద్రాబాద్ తిరుపతి, భువనేశ్వర్, పూరీ, తదితర ప్రాంతాల నుంచి బెంగళూరు, రామేశ్వరం, సికింద్రాబాద్, తిరుపతి, షాలీమార్, కన్యాకుమారి, చెన్నై, ప్రాంతాలకు వెళ్ళే రైళ్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.

తుపాను నేపథ్యంలో రైల్వే హెల్ప్ డెస్కులు ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దానా తుపాను నేపథ్యంలో విజయవాడ రైల్వే డివిజన్‌లో ప్రయాణికుల సహాయం కోసం హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది. ఈ మేరకు విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

స్టేషన్ పేరు	ఫోన్ నెంబరు
సామర్లకోట	8842327010
నెల్లూరు	08612345863
విజయవాడ	8662576924
రాజమండ్రి	08832420541
అనకాపల్లి	7569305669
ఏలూరు	7569305268
గూడూరు	08624250795
నిడదవోలు	08813223325
ఒంగోలు	0859228036
తాడేపల్లిగూడెం	8818226162
తుని	08854252172
తెనాలి	08644227600
గుడివాడ	7815909462
భీమవరం టౌన్	7815909402

విద్యాసాగర్ కేసులో తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

సినీనటి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో విజయవాడ కోర్టు జారీ చేసిన రిమాండ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వ్యాపారవేత్త కె విద్యాసాగర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. బుధవారం హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి ప్రకటించారు. పోలీసుల తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్, విద్యాసాగర్ తరపున సీనియర్ న్యాయవాది టి నిరంజన్‌రెడ్డి వాదించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600 031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర సం.	లోను అకౌంట్ నెం.	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	86048855	ఆస్తి పై రుణం	1. గంజాల వెంకన్నబాబు, 2. గంజాల సాయిబాబు	11.10.2024	INR 9,96,110.22/-

ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-521001, కృష్ణాజిల్లా, మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ. పరిధిలోని మచిలీపట్నం మండలం, కోన గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.187/1ఎ, డో.నం.2/89 లో ఆర్‌సిసి భవనం మరియు సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 652.48 చ.గ.లు. లేదా 545.47 చ.మీ.లు. మరియు **హద్దులు : తూర్పు : గంజాల రాంబాబు, గంజాల నాగభూషణం, గంజాల నాగేశ్వరరావు సైట్ మరియు ఇల్లు- 149.7 అ.లు., పడమర :** పెరె శ్రీను, పెరు నాంచారయ్య, పెరె సోము **సైట్- 161.7 అ.లు., ఉత్తరం : పల్లెతుమ్మలపాలెం రోడ్డు-38.6 అ.లు., దక్షిణం : సి సి రోడ్డు- 37.0 అ.లు.**

మీకు తెలియజేయవలసినది ఏమనగా **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** కు బకాయిలను చెల్లించవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/- అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
తేది : 24.10.2024
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్

JM FINANCIAL — జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U67190MH2007PLC74287
నమోదిత కార్యాలయం చిరునామా : 7వ అంతస్తు, సినెర్జీ, అప్పా సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400 025.
టెలి : +91 22-66303030, ఫ్యాక్స్ : + 911 22-66303223, www. Jmfinancialarc.com

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 8(1) క్రింద) స్వాధీనతా నోటీసు (స్థిరాస్థి కొరకు)

ఏదైతే, జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, అరణ్య ట్రస్టీ సామర్థ్యంతో వ్యవహరిస్తుంది (ఇకపై 'జెఎమ్ఎఫ్ఎఆర్‌సి' గా సూచించబడుతుంది) సులోచన గుర్రాల (ఇకపై "రుణగ్రహీత(లు)"గా సూచిస్తారు)కి అంతర్లీన భద్రతా ఆసక్తితో సహా దీని కోసం సృష్టించబడిన అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీతో సహా పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2022 (ఇకపై 'సర్ఫేసీ యాక్ట్' గా సూచించబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమేమనగా జెఎమ్ఎఫ్ఎఆర్‌సి యొక్క అధీకృత అధికారి సదరు రూల్స్‌లోని 8తో చదువుతూ చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువసంతకందారు క్రింద వివరించిన షెడ్యూల్ ఆస్తి (ఇకపై 'పేర్కొన్న ఆస్తి' గా సూచించబడుతుంది) ని స్వాధీనపరచుకోవడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు జెఎమ్ఎఫ్ఎఆర్‌సి తనఖాకు లోబడి జరుపవలెనని తెలపడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించడమైనది.

క్ర సం.	రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు), లోన్ నం.	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	1. స్వాధీనతా తేది 2. డిమాండ్ నోటీసు తేది 3. నాటికి బకాయి మొత్తం రూ.లో
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20.12.2024** at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 21/10/2024

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES,MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21,Sai Baba Street,Narayana Bhavanam, Dabagardens,Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No.652 of 2018 in OA No.24 of 2016

Indian Bank, Narasaraopeta Branch, Guntur District
Versus
M/s. PBR Constructions, rep. by its Prop: Kamireddy Pradeep Babu Reddy & others

To,
(CD 1) M/s. PBR Constructions, rep. by its Prop: Kamireddy Pradeep Babu Reddy, D.No. 3-11-3, Lingamuntla Village, Narasaraopet, Guntur District.
(CD 2) Smt. Guda Leelavathi, W/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 3) Sri Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 4) Sri Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Door No. 12-10-5/1, Prakashnagar, Narasaraopet, Guntur District.
(CD 5) M/s. Origin Tele Services Pvt. Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at Plot No. 8-3-3-216/2, Flat No. 101, Sree Apartments, Srinivasa Nagar, West Ameerpet, Hyderabad-500038.
(CD 6) M/s. GLV Constructions Pvt.Ltd., Rep by its Directors (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 7) M/s. Mavens Software Solutions (India) Pvt.Ltd., Rep by its Director (1) Guda Sridhar Reddy, S/o. Late Raja Gopala Reddy and Guda Srikanth Reddy, S/o. Late Raja Gopala Reddy, Having its business at 405. IV Floor, Annapurna Block, Aditya Enclave, Ameerpet, Hyderabad.
(CD 8) Sri Swarnapu Eswar Reddy, S/o Raghurama Reddy, D.No. 12-8-1/1A, Prakashnagar, Narasaraopet, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/24/2016 an amount of **Rs.97,09,432/- (Rupees Ninety Seven Lakh Nine Thousand Four Hundred Thirty Two Only)** along with pendentellite and future interest @18.70% p.a with monthly rests w.e.f.14/07/2015 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **20.12.2024** at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 21/10/2024

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

TATA **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** **డిమాండ్ నోటీసు**

సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013 సంప్రదించాల్సిన నం. (022) 66069383.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ల అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)** యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.
పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేదీ నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్ఎఫ్ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర. సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగేటర్(లు)/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు (రూ.)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
1.	9642789.	శ్రీ. వింజమూరి ప్రభుదాస్ (రుణగ్రహీత) శ్రీమతి. వింజమూరి శిరీష (సహ రుణగ్రహీత)	14-10-2024 నాటికి రూ.30,51,063/- (ముప్పై లక్షల యాభై ఒక్క వేల అరవై మూడు రూపాయలు మాత్రమే)	15.10.2024 & 07.10.2024

స్థిరాస్తి వివరణ : గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో శ్రీ. వింజమూరి ప్రభుదాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5412/2016 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ పరిధి 99.5 చ.గ.లు. (83.58 చ.మీ.లు.) మింజువాల్యూ తో దానిపై నిర్మాణాలుతో సౌలభ్య హక్కులు ఆత్మకూరు ఆర్.ఎస్.నం.160/సి బయట మొత్తం విస్తీర్ణం ఎ.లు. 2.48 సెంట్లు. మరియు 160/డి ఎ.లు. 3.03 సెంట్లు. మొత్తం ఎ.లు. 5.51 సెంట్లు. మరియు క్రింది **విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు** : తాత వెంకట కృష్ణారావు ద్వారా అమ్మబడిన స్థలం 21-7 అ.లు., **దక్షిణం :** పొలసి నాచారయ్య స్థలం 42-0 అ.లు., **పడమర :** 5 అ.లు. బజారు రోడ్డు 21.2 అ.లు., **ఉత్తరం :** నసీర్ అహ్మద్ స్థలం 41.11 అ.లు.

తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదీవరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్ఎఫ్ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/ చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.
బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్ఎఫ్ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేదించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

ప్రదేశం: ముంబై
తేది: 24.10.2024

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

ప్రజాశక్తి
www.prajasakti.com

హిందూత్వ శక్తుల అరాచకం

- యుపిలోని బహ్రైచ్‌లో గాడితప్పిన శాంతి భద్రతలు
- ముస్లిములే లక్ష్యంగా కాషాయమూకల దాడులు
- ఇళ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పు, ధ్వంసం
- ఇది యోగి సర్కారు వైఫల్యమే
- విపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తల ఆగ్రహం

హింసాకాండ చెలరేగిన బహ్రైచ్‌లోని మహారాజ్ గంజ్ ప్రాంతంలో ప్రభుత్వం రాత్రికిరాత్రే నోటీసులు అంటించడంతో దుకాణాలను తరలిస్తున్న స్థానికులు

లక్నో : యుపిలోని బహ్రైచ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ కాషాయ శక్తులు రెచ్చిపోతున్నాయి. కొన్ని రోజుల క్రితం హిందూత్వ కార్యకర్త రాం గోపాల్ మిశ్రా మరణించిన విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంగా కాషాయమూకలు మత హింసకు తెరలేపాయి. ముస్లిములను లక్ష్యంగా చేసుకున్నాయి. వారిపై దాడులకు తెగబడ్డాయి. వారి ఇళ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పంటించటం, ధ్వంసం చేయటం వంటి హింసాత్మక చర్యలకు దిగాయి. అంతేకాదు, వారి ఇళ్లలోకి చొరబడి ఇంట్లోని వస్తువులతో పాటు అనేక ఇతర సామగ్రి, విలువైన వస్తువులను అందినకాడికి దోచుకున్న కేసులూ అక్కడ నమోదయ్యాయి. బహ్రైచ్‌లోని రెండు పోలీసు స్టేషన్ల పరిధిలో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఇక్కడి ముస్లిములు తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు.

గొడవ ఇలా మొదలు

దుర్గాదేవీ విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న బహ్రైచ్‌లోని మహసీ ప్రాంతంలో ఊరేగింపు జరిగింది. అయితే, ముస్లిములు ఉండే ప్రాంతం నుంచి వెళ్తున్న క్రమంలో హిందూత్వ కార్యకర్తలు డిజెలో అసభ్యకరమైన, అభ్యంతరకరమైన పాటలను భారీ శబ్దంతో పెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అది ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. అది మతం రంగు పులుముకొని, హింసగా మారింది. హింసాత్మక పరిస్థితుల్లో హిందూత్వ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. తమ చేష్టలతో ముస్లిములను రెచ్చగొట్టారు. సాయుధులైన కాషాయ కార్యకర్తలు వారిపై దాడికి దిగారు. ఆ సమయంలో రాం గోపాల్ మిశ్రా అక్కడున్న ఒక ముస్లిం ఇంటి పైకి ఎక్కి, అక్కడున్న ఇస్లామిక్ జెండాను తొలగించాడు. ఆ స్థానంలో కాషాయ జెండాను పెట్టాడు. 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేశాడు. దీని తర్వాత అక్కడ పరిస్థితి మరింత చేజారింది. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో రాం గోపాల్ మిశ్రా చనిపోయాడు. దీంతో అప్పుడు బహ్రైచ్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. హిందూత్వ శక్తుల అతి చర్యలతో అక్కడ శాంతి భద్రతలు అదుపుతప్పాయి. ముస్లిములను కాషాయ మూకలు లక్ష్యంగా చేసుకుంటూ దాడులకు, లూటీలకు తెగబడ్డాయి.

గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు

బహ్రైచ్ పోలీసులు మాత్రం ఈ మొత్తం ఎపిసోడ్‌లో 14 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్తున్నారు. 11 మందిని నిందితులుగా చేర్చినట్టు తెలుపుతున్నారు. అయితే, ఇందులో ఎనిమిది ముస్లిములకు వ్యతిరేకంగా జరిగిన హింస, నిప్పంటించటం వంటి ఘటనలకు చెందినవి ఉన్నాయి. ఈ ఘటనల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని పోలీసులు చెప్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, మూకలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. లాఠీలు, ఇనుప రాడ్లు, పదునైన ఆయుధాలు, గ్లాస్ బాటిళ్లు, పెట్రోల్ వంటి వాటితో కాషాయమూకలు దాడులకు తెగబడ్డాయని స్థానికులు చెప్తున్నారు. అల్లర్లతో మహారాజ్ గంజ్ బజార్, చాంద్‌పారా, చాంద్‌పారా జోట్ గ్రామాలు, రాజీ క్రాసింగ్, మహసి బ్లాక్ కస్బా, సాధువపూర్ గ్రామాలు ప్రభావితమయ్యాయి.

'మేకలు, గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లారు'

హింసాత్మక అల్లర్లతో ముస్లిం కుటుంబాలు తీవ్ర నరకయాతనను అనుభవించాయి. ముఖ్యంగా, మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురయ్యారు. హిందూత్వ కార్యకర్తలు తమ ఇళ్లల్లోకి చొరబడి అందినకాడికి దోచుకున్నారని, ఇళ్లకు, దుకాణాలకు, తమ వాహనాలకు నిప్పంటించారని చాంద్‌పారా గ్రామంలోని మహిళలు తమ బాధ, భయాన్ని వ్యక్తం చేశారు. భౌతికదాడులకూ తెగబడ్డారని వివరించారు. తమ ఇళ్లలో ఉన్న మేకలు, గ్యాస్ సిలిండర్లను సైతం ఎత్తుకెళ్లారని ఒక మహిళ తెలిపింది. వీరు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. హార్డీ పోలీసు స్టేషన్‌లో 500 నుంచి 750 మంది వ్యక్తులపై పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారు.

రూ.90 వేలు చోరీ

బహ్రైచ్‌లోని స్టీల్‌గంజ్ మార్కెట్‌లో నూర్ మొజ్జమ్, అబ్దుల్ మాజిద్, మొహమ్మద్ సలీంలకు చెందిన దుకాణాలను కాషాయ మూక ధ్వంసం చేసింది. బయట పార్క్ చేసిన ఉన్న వాహనాలకు నిప్పంటించింది. జిల్లా ఆస్పత్రికి సమీపంలో ఉన్న షాదాబ్, నిజాం, నసీంలకు చెందిన దుకాణాలకూ హిందూత్వ శక్తులు నిప్పంటించాయి. ఇది నగరంలో తీవ్ర గందరగోళ పరిస్థితికి దారి తీసిందనీ, భయాందోళనకు గురైన ప్రజలు ఎటు పడితే అటు ఉరుకులు, పరుగులు తీశారనీ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. జాయ్ చాంద్‌పారా స్థానికుడు ఒకరు.. దుండగులు తన దుకాణంలో ఉన్న రూ.90 వేల నగదును ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో 15 మంది గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ దాఖలైంది.

నిందితులను వదిలేసి.. బాధితులపై కేసులు

బహ్రైచ్‌లోని పరిస్థితులపై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పి)తో పాటు విపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. యోగి పాలనలో ఇక్కడ శాంతి భద్రతలు అదుపు తప్పాయని ఆరోపించారు. బిజెపి పాలనలో యోగి సర్కారు అండ చూసుకొనే హిందూత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని అన్నారు. దాడులు చేసిన హిందూత్వ కార్యకర్తలకు బదులు.. బాధితులైన ముస్లిములపై పోలీసులు కేసులు పెడుతున్నారని ఎస్పి నాయకుడు సంభల్ జియా-ఉర్-రెహ్మాన్ బర్క్ సోషల్ మీడియా వేదికగా ఆరోపించాడు. పోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే, ఆయన ఆరోపణలను పోలీసులు తోసిపుచ్చారు. ఇరువర్గాల నుంచి హింసలో భాగమైనవారిపై కేసులు నమోదు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 90 మందికి పైగా అరెస్టు చేసినట్టు పోలీసులు చెప్పారు.

జార్ఖండ్ ఎన్నికలకు సిపిఎం అభ్యర్థుల జాబితా విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జార్ఖండ్ ఎన్నికలకు సిపిఎం అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. తమర (ఎస్‌టి) స్థానంలో సురేష్ ముండా, బహరగోర నుంచి సపన్ మహతో, సిసాయి (ఎస్‌టి) స్థానంలో మధువా కచప్, చత్ర (ఎస్‌సి) స్థానంలో పున్ భూయియో పోటీ చేయనున్నారు. అలాగే జమ్తారా నుంచి లఖన్ లాల్ మండల్, పాకుర్ నుంచి షేక్ సైపుద్దీన్, మహేశ్ పుర్ (ఎస్‌టి) స్థానంలో గోపిన్ సోరెన్, జామా (ఎస్‌టి) నుంచి సనాతన్ డెహ్రీ, మందర్ (ఎస్‌టి) స్థానంలో మహిళా నేత కీర్తి ముండా పోటీ చేయనున్నారు.

సిపిఐ నుంచి 9 మంది

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో 9 మంది అభ్యర్థులను సిపిఐ ప్రకటించింది. ఇండియా బ్లాక్ మిత్రపక్షాలు ఆఫర్ చేసిన సీట్ల కేటాయింపులపై ఆ పార్టీ అసంతృప్తిని వ్యక్తం చేసింది. నాలా అసెంబ్లీ నుండి కన్హై చంద్రమల్ పహాడియా, శరత్ అసెంబ్లీ నుండి ఛాయా, బర్కథా అసెంబ్లీ నుండి మహదేవ్ రామ్, డాల్తోగంజ్ నుండి రుచిర్ తివారీ, కంకే నుండి సంతోష్ కుమార్ రజక్, సిమారియా నుండి సురేష్ కుమార్ భుయా, ఛత్ర నుండి డోమన్ భుయా, బిషన్‌పూర్ నుండి మహేంద్ర ఒరాన్, భవన్‌పూర్ నుంచి ఘన్‌శ్యామ్ పాఠక్ పోటీ చేస్తున్నారు. రాంచీ, మండు, బర్కాగావ్ హజారీబాగ్, పోరేయాహత్ అభ్యర్థులను రెండు రోజుల తరువాత ప్రకటిస్తారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబరు 13, నవంబరు 20 తేదీల్లో రెండు దశల్లో జరుగుతాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

35 మందితో జెఎంఎం తొలి జాబితా

- బర్‌హైత్ నుంచి హేమంత్ సొరేన్ పోటీ

రాంచీ : జార్ఖండ్ ఎన్నికల్లో పోటీ చేసే 35 మంది పార్టీ అభ్యర్థుల జాబితాను జెఎంఎం బుధవారం విడుదల చేసింది. ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ బహ్రైత్ నుంచి, ఆయన భార్య కల్పనా సొరేన్ గండే నుంచి పోటీ చేస్తారు. జార్ఖండ్‌లో నవంబరు 13, 20 తేదీలలో రెండు దశలుగా ఎన్నికలు జరుగుతాయి. 23న ఫలితాలు ప్రకటిస్తారు. హేమంత్ ప్రస్తుతం సాహిబ్‌గంజ్ జిల్లాలోని బహ్రైత్ (ఎస్‌టి) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన ఈ స్థానం నుండి బిజెపి అభ్యర్థిపై 25,740 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కల్పనా సొరేన్ గండే స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో 27,149 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. జెఎంఎం అభ్యర్థులలో హేమంత్ సోదరుడు బసంత్ సొరేన్, శాసనసభ స్పీకర్ రబీంద్రనాథ్ మహతో, మంత్రి మిథిలేష్ ఠాగూర్ తదితర ప్రముఖులు ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాల్లో జెఎంఎం, కాంగ్రెస్ కలిసి 70 సీట్లకు పోటీ చేస్తున్నాయి. ఆర్‌జెడి, వామపక్షాలు మిగిలిన 11 స్థానాల్లో పోటీ చేస్తాయి. ఆర్‌జెడి ఇప్పటికే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించింది. ప్రతిపక్ష కూటమిలో బిజెపి 68, ఎజెఎస్‌యు 10, జెడియు 2, ఎల్‌జెపి (రాం విలాస్) ఒక స్థానంలో పోటీ చేస్తాయి.

మహాయుతిలో అసమ్మతి మంటలు

- బిజెపి అభ్యర్థులపై శివసైనికుల తిరుగుబాటు
- 4 స్థానాల్లో పోటీకి సన్నాహాలు

ముంబయి : మహారాష్ట్రలో అధికార మహాయుతిలో అసమ్మతి మంటలు చెలరేగుతున్నాయి. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం బిజెపి ప్రకటించిన 99 మంది అభ్యర్థుల జాబితాపై శివసేన ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ముఖ్యంగా కల్యాణ్ ఈస్ట్, థానే, నవీ ముంబయి, ముర్బాద్ స్థానాల్లో బిజెపి ప్రకటించిన అభ్యర్థులకు శివసేన నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ స్థానాల్లో పోటీకి దిగాలని స్థానిక శివసేన నేతలు నిర్ణయించుకున్నారు. కల్యాణ్ ఈస్ట్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ భార్య సులభా గైక్వాడ్‌ను బిజెపి బరిలో దింపింది. ఆమెకు మద్దతుగా ప్రచారం చేసే ప్రశ్నే లేదని స్థానిక శివసేన కార్యకర్తలు తెగేసి చెప్పారు. ఉల్హాస్‌నగర్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌లో శివసేన నాయకుడు మహేష్ గైక్వాడ్‌పై గణపత్ కాల్పులు జరిపారు. ప్రస్తుతం ఆయన ఈ కేసులో జైలులో ఉన్నారు. ఆయన భార్యకు బిజెపి టిక్కెట్ ఇవ్వడాన్ని శివసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారు. అభ్యర్థిని మార్చాలంటూ వారు నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు.

థానేలో సంజయ్ ఖేల్కర్‌కు బిజెపి టిక్కెట్ ఇవ్వడాన్ని కూడా శివసేన కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. ఈ నియోజకవర్గం శివసేన అధిపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు కంచుకోట అని వారు గుర్తుచేశారు. నవీ ముంబయిలోని ఐరోలీలో గణేష్ నాయక్‌ను, ముర్బాద్‌లో కిషన్ కాథోర్‌ను బిజెపి పోటీకి నిలపడం కూడా శివసేన ఆగ్రహానికి కారణమవుతోంది. ఈ స్థానాల్లో షిండే నేతృత్వంలోని శివసేన అభ్యర్థులను నిలపాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా వుండగా షిండే సేన మంగళవారం రాత్రి 45 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం ఏక్‌నాథ్ షిండే థానేలోని కప్రీ-పంచ్‌పకడీ నుండి పోటీ చేస్తారు. ఉద్ధవ్ ఠాక్రేపై తిరుగుబాటు చేసి ఏక్‌నాథ్ పంచన చేరిన ఎమ్మెల్యేలందరికీ టిక్కెట్లు దక్కాయి.

చర్చలు, దౌత్యానికే భారత్ ఓటు !

- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళపై సత్వర కార్యాచరణకు పిలుపు

కజన్ : భారత్ ఎప్పుడూ చర్చలు జరిపేందుకు, దౌత్యానికే మద్దతునిస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం స్పష్టం చేశారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్లీనరీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. చర్చల ద్వారానే ఏ ఘర్షణలనైనా పరిష్కరించుకోగలమని మంగళవారం రష్యా నేత పుతిన్‌కు కూడా స్పష్టం చేశారు. బ్రిక్స్ సభ్య దేశాలు అలాగే యావత్ ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సవాళ్ళపై మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై సత్వర కార్యాచరణ చేపట్టాలని పిలుపిచ్చారు. నేడు ప్రపంచం అనేక సవాళ్ళను, సమస్యలను ఎదుర్కొంటోందని, ఇటువంటి సమయంలో బ్రిక్స్ సదస్సు జరుగుతోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణాన్ని నివారించి, ఆహారం, ఇంధనం, ఆరోగ్యం, నీటి భద్రతలకు హామీ కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి వుందని, అవే ప్రస్తుత ప్రాధాన్యతాంశాలని మోడీ చెప్పారు. ఈ సాంకేతిక యుగంలో ఆన్‌లైన్ ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడం, డీప్ ఫేక్ వంటి సైబర్ నేరాలతో సహా కొత్త సవాళ్ళు తలెత్తుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు పట్ల చాలా ఎక్కువగా ఆశలు, అభిప్రాయాలు వుంటాయని అన్నారు. బ్రిక్స్ అన్నది విచ్ఛిన్నకరమైనది కాదని, యుద్ధానికి కాకుండా, చర్చలకు, దౌత్యానికే మద్దతునిస్తుందన్న విషయం స్పష్టం చేయాల్సి వుందని మోడీ పేర్కొన్నారు. కరోనా మహమ్మారి కాలంలో బ్రిక్స్ దేశాలు ఎలా కలిసిమెలిసి పనిచేశాయో ఆయన ఈ సందర్భంగా వివరించారు. కోవిడ్‌ను మనందరం కలిసి ఎదుర్కొన్నట్లే, భద్రతతో కూడిన పటిష్టమైన, సంక్షేమ, సౌభాగ్యాలతో కూడిన భవిష్యత్‌ను మనం సృష్టించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. తీవ్రవాదంపై ప్రపంచ దేశాలు యుద్ధం సాగించాలని మోడీ ఉద్బోధించారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి వంటి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. గతేడాది ఈజిప్ట్, ఇరాన్, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలను భాగస్వామ్య దేశాలుగా బ్రిక్స్‌లోకి తీసుకున్నామని, ఈ దేశాలన్నిటితో కలసి మొదటిసారిగా ఇప్పుడు సమావేశం కావడం సంతోషంగా వుందని మోడీ వ్యాఖ్యానించారు.

మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్‌లో ఫుడ్ పాయిజన్

- ఒకరు మృతి
- 10మందికి అస్వస్థత

అమెరికా : మెక్‌డొనాల్డ్స్ క్వార్టర్ పౌండర్ హాంబర్గర్ రెస్టారెంట్‌లో ఆహారం తిన్న ఒకరు ఈ.కోలి బ్యాక్టీరియా సోకి చనిపోయారని, పది మందికిపైగా అస్వస్థతకు గురయ్యారని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) మంగళవారం వెల్లడించింది. సెప్టెంబరు చివరి వారంలో ప్రారంభమైన వ్యాప్తి, 10 పశ్చిమ రాష్ట్రాలలో విస్తరించింది. ఈ ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. ఇప్పటికి మొత్తం 49 కేసులు నమోదుకాగా, ఎక్కువగా కొలరాడో, నెబ్రాస్కాలో కేంద్రీకతమై ఉన్నాయని సీడీసీ తెలిపింది. ఈ.కోలి బ్యాక్టీరియా సోకినవారిలో డయోరియా, తీవ్రమైన జ్వరం, వాంతులు లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ బ్యాక్టీరియా సోకిన మూడు నాలుగు రోజుల తర్వాత లక్షణాలు వెలుగుచూస్తాయి. మెక్‌డొనాల్డ్స్ క్వార్డర్ పౌండర్ రెస్టారెంట్ లో ఆహారం తినినవారిలోనే ఈ బ్యాక్టీరియా ఆనవాళ్లు కనిపిస్తున్నాయి..! క్వార్డర్ పౌండర్‌లో ఆహారం తిని, డయోరియా, తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి ఈ-కోలి లక్షణాలు బయటపడితే వైద్య సహాయం తీసుకోవాలని సీడీసీ సూచించింది.

అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే మెక్‌డోనాల్డ్స్ షేర్లు 6 శాతానికిపైగా పడిపోయాయి. అస్వస్థతతకు గురైనవారిలో 10 మంది ఇప్పటికే ఆసుపత్రిలో చేరారు. వీరిలో తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధి హేమోలిటిక్ యురేమిక్ సిండ్రోమ్‌తో బాధపడుతోన్న చిన్నారి కూడా ఉంది. కొలరాడోలో ఓ వ్యక్తి మతి చెందినట్టు సీడీసీ వెల్లడించింది. అస్వస్థతకు గురైన వ్యక్తులందరిలోనూ ఈ.కోలి బ్యాక్టీరియా ఆనవాళ్లు ఉన్నాయని, అనారోగ్యం బారిన పడటానికి వీరు ముందు మెక్‌డొనాల్డ్స్‌లో ఆహారం తీసుకున్నట్లు సీడీసీ స్పష్టం చేస్తూ ప్రకటన చేసింది.

వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

వయనాడ్: కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన పేరన ఉన్న ఆస్తి రూ.12 కోట్లుగా చూపారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం రూ. 46.39 లక్షలు అని పేర్కొన్నారు. వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఆమె బుధవారం తన నామినేషన్ వేశారు. . ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో మూడు బ్యాంకు ఖాతాల్లో వివిధ మొత్తాలలో డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు, ఆమె భర్త రాబర్ట్ వాద్రా బహుమతిగా ఇచ్చిన హెూండా (సిఆర్‌వి) కారు , 4,400 గ్రాముల బంగారం, సిమ్లాలో రూ. 5.6 కోట్ల విలువ చేసే విలాసవంతమైన భవనం ఉన్నట్లు తెలిపారు. ఆమె స్థిరాస్తులు 7.74 కోట్లకు పైగా ఉన్నాయి. ఇందులో న్యూ ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన రెండు వ్యవసాయ క్షేత్రాలు, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉంది రాహుల్ గాంధీ రాయ్ బరేలి స్థానాన్ని ఉంచుకుని వాయనాడ్‌ను వదులుకోవడంతో ఈ ఉప ఎన్నికల అవసరమైంది.

4రాష్ట్రాలపై 'దానా' ప్రభావం

ఢిల్లీ: తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బుధవారం ఉదయం తుఫానుగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. 'దానా' తుఫానుగా పిలువబడే దీని వల్ల తీరం వెంబడి గంటకు 45- 65 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో తుఫాను తీవ్ర ప్రభావం ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో విజయనగరం, మన్యం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇటు రుతుపవనాల ప్రభావంతో రాయలసీమలో మరో నాలుగు రోజులు భారీగా వర్షాలు పడనున్నాయని ఐఎండీ సూచించింది. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లడం మానుకోవాలని భారత వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఇప్పటికే వర్ష సూచనలు ఉన్న జిల్లాల్లోని స్కూల్స్, కాలేజీలకు సెలవులు ప్రకటిస్తున్నారు.

ఎంవిఎ భాగస్వాముల మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నందున ఆ 33 సీట్లపైన త్వరలో ఒక నిర్ణయానికి రావాల్సి ఉంది. శివసేన నాయకుడు ఒకరు మాట్లాడుతూ, మిగిలి ఉన్న ఈ 33 సీట్లలో 18 సీట్లను ఎంవిఎ కూటమిలోని చిన్న భాగస్వామ్య పార్టీలకు అట్టిపెట్టనున్నట్లు తెలిపారు. అవి పోగా మిగిలిన 15 స్థానాలపై ఒకటి రెండు రోజుల్లో ఏకాభిప్రాయానికి వస్తామని ఆయన తెలిపారు. ఈ పదిహేను స్థానాల్లో 10 స్థానాలు విదర్భ ప్రాంతానికి చెందినవి కాగా, మిగతావి ముంబయి పరిధిలోనివి శివసేన (యుబిటి) తన అభ్యర్థులను కొందరిని బుధవారం ప్రకటించింది. వీరిలో మాజీ మంత్రి, శివసేన (యుబిటి) యువజన విభాగం నాయకుడు ఆదిత్య థాకరే సెంట్రల్ ముంబైలోని వర్లీ నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేయనున్నారు. ఆయనకు సమీప బంధువు వరుణ్ సర్దేశాయ్ నగరంలోని బాంద్రా (తూర్పు) స్థానం నుంచి పోటీ చేయనున్నారు. 2022లో శివసేనలో చీలిక తర్వాత ఉద్ధవ్ థాకరేతో కలిసి ఉన్న చాలా మంది ఎమ్మెల్యేలను పార్టీ మళ్లీ బరిలో నిలిపింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే పోటీలో ఉన్న థానేలోని కోప్రి-పంచ్‌పఖాడి సీటులో, శివసేన (యుబిటి) కేదార్ దిఘేని రంగంలోకి దించింది.

దళితుల సంఘ బహిష్కరణపై స్వతంత్ర దర్యాప్తుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : హర్యానాలోని హిస్సార్ జిల్లాలో ఒక గ్రామంలో అగ్ర వర్ణాల వారు దళితులను సామాజికంగా బహిష్కరించారని వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తుకు సుప్రీం కోర్టు బుధవారం ఆదేశించింది. 2017నాటి కేసులో నమోదైన ఆరోపణలపై ఇరువురు యుపి మాజీ డిజిపిలు విక్రమ్ చంద్ గోయల్, కమలేంద్ర ప్రసాద్‌లు ఈ దర్యాప్తు చేపడతారని తెలిపింది. గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై స్వతంత్రంగా దర్యాప్తు చేసి, అక్కడి పరిస్థితిపై మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని బెంచ్ ఆదేశించింది. అలాగే తీసుకోవాల్సిన అవసరమైన చర్యలను కూడా సూచించాలని పేర్కొంది. ప్రస్తుతం గ్రామంలో సాధారణ పరిస్థితులే నెలకొన్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని బెంచ్‌కు తెలియచేశారు. అయితే 2017లో చార్జిషీట్ దాఖలైంది కానీ ఎలాంటి అరెస్టులు జరగలేదు. ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నవారికి హర్యానా పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారు.

ఇండస్ట్రియల్ ఆల్కహాల్ తయారుచేసే అధికారం రాష్ట్రాలకూ వుంది

- స్పష్టం చేసిన సుప్రీం

న్యూఢిల్లీ : ఇండస్ట్రియల్ ఆల్కహాల్ తయారీని నియంత్రించి చట్టాలను చేసేందుకు, పన్ను విధించేందుకు రాష్ట్రాలకు కూడా అధికారం వుందని సుప్రీం కోర్టు బుధవారం రూలింగ్ ఇచ్చింది. 1990లో సింథటిక్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వర్సెస్ యుపి ప్రభుత్వం మధ్య కేసులో ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తాజా తీర్పును 8:1 మెజారిటీతో ఆమోదించింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని 9మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ కేసులో జస్టిస్ నాగరత్న మిగిలిన బెంచ్ తీర్పుతో విభేదించారు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ 8లో ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌ను ప్రస్తావించారని బెంచ్ పేర్కొంది.

బంగ్లాలో మళ్లీ ఉద్రిక్తతలు !

- అధ్యక్షుడి రాజీనామాకు డిమాండ్
- బంగభవన్ ముట్టడికి యత్నం
- భద్రత కట్టుదిట్టం

బంగ్లాదేశ్ అధ్యక్ష భవనం దిశగా దూసుకెళ్తున్న ఆందోళనకారులు

ఢాకా : బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. మాజీ ప్రధాని హసీనా రాజీనామా లేఖ తన వద్ద లేదంటూ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్ష బంగ్లా నేషనల్ పార్టీ (బిఎన్‌పి), విద్యార్థులు, ఇతర ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వీధుల్లోకి వచ్చారు. అధ్యక్ష భవనం (బంగ భవన్) ముట్టడికి యత్నించారు.

గత వారం బంగ్లా దినపత్రిక మనబ్ జమీన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షహబుద్దీన్ మాట్లాడుతూ, హసీనా రాజీనామాకు సంబంధించి తన వద్ద ఎలాంటి రాతపూర్వక ఆధారాలు లేవని చెప్పారు. అధ్యక్షుడి వ్యాఖ్యలను నిరసిస్తూ వెంటనే ఆయన రాజీనామా చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. బంగ భవన్ ముట్టడికి యత్నించడంతో తాత్కాలిక ప్రభుత్వం పెద్దయెత్తున భద్రతా దళాలను మోహరించింది. వెంటనే ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాలని ముఖ్య సలహాదారు ప్రెస్ కార్యదర్శి షఫీక్ ఆలమ్ ఆందోళనకారులను కోరారు. బంగ్లా నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ప్రతినిధి బృందంతో ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్‌ను కలిసి అధ్యక్షునికి ఉద్వాసన పలకాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. ఆందోళనకారులను నిలువరించేందుకు ప్రధాన గేట్ వద్ద ముళ్ళ కంచె ఏర్పాటు చేశారు. సాయుధ బలగాలను మోహరించారు.

హసీనా పదవీచ్యుతికి దారితీసిన ఆందోళనలకు నాయకత్వం వహించిన విద్యార్థి ఉద్యమమే ఇప్పుడు కూడా షహబుద్దీన్ రాజీనామా చేయాలని కోరుతోంది. ఇందుకోసం వారం రోజుల గడువును విధించింది. 1972లో రూపొందించిన బంగ్లాదేశ్ రాజ్యాంగాన్ని రద్దు చేయడంతో సహా ఐదు డిమాండ్లను పెట్టింది.

అభివాదం చేస్తున్న బ్రిక్స్ దేశాల అధినేతలు

ఐరాసలో సంస్కరణలు అవశ్యం

- ఏకపక్ష ఆంక్షలు వద్దు
- బ్రిక్స్ డిక్లరేషన్ పిలుపు

కజన్ : బ్రిక్స్ రెండు రోజుల సదస్సు బుధవారంతో ముగిసింది. వర్ధమాన దేశాలకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తూ భద్రతా మండలి మరింత సమర్ధవంతంగా తయారయ్యేందుకు వీలుగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ సంయుక్త డిక్లరేషన్‌ను ఆమోదించింది. 134 దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. ఏకపక్షంగా, అక్రమంగా ఆంక్షలు విధించడాన్ని బ్రిక్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనివల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం వుంటుందని సభ్య దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే జాతీయ కరెన్సీలను కూడా ఉపయోగించాలని సభ్య దేశాలు నిర్ణయించాయి. తద్వారా అమెరికా డాలరుపై ఆధారపడడాన్ని తగ్గించాలని భావించాయి.

పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించుకోవడం చాలా ముఖ్యమని బ్రిక్స్ భావిస్తోందని డిక్లరేషన్ పేర్కొంది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని బలోపేతం చేయాలని, ప్రపంచ సుస్థిరతలో ఆ ఒప్పందం పాత్రను గుర్తించాలని పిలుపిచ్చింది. అభివృద్ధి క్రమంలో బాగా వెనుకబడిన దేశాలకు అంతర్జాతీయ ప్రక్రియల్లో మరింతగా ప్రాతినిధ్యం కల్పించాలని బ్రిక్స్ కోరింది. సూడాన్‌లో హింస పెచ్చరిల్లడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ తక్షణమే కాల్పుల విరమణకు పిలుపిచ్చింది. అలాగే గాజాలో కూడా తక్షణమే కాల్పుల విరమణ జరగాలని, బందీల విడుదల చేపట్టాలని కోరింది. ఐక్యరాజ్య సమితిలో పూర్తి స్థాయి సభ్యదేశంలో పాలస్తీనాను ఆమోదించడానికి బ్రిక్స్ దేశాలు మద్దతిచ్చాయి. చర్చల ద్వారా ఉక్రెయిన్ సమస్యను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వ ప్రతిపాదనలను బ్రిక్స్ దేశాలు పరిశీలిస్తున్నాయి. బహుళపక్ష వాదం పట్ల నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, అంతర్జాతీయ వ్యవస్థలో ఐక్యరాజ్య సమితి కీలక కేంద్ర పాత్రను పరిరక్షించాలని పిలుపిచ్చింది.

లెబనాన్ పోర్ట్ సిటీ టైర్‌పై ముమ్మర దాడులు

- పొగ కమ్మేసిన నగరం
- ఉత్తర గాజాలో దిగజారిన పరిస్థితులు

గాజా/ బీరుట్ : లెబనాన్‌లో నాల్గవ అతిపెద్ద నగరమైన, దక్షిణ ప్రాంత ఓడరేవు నగరం టైర్‌పై ఇజ్రాయిల్ మిలటరీ బుధవారం ముమ్మర దాడులకు పాల్పడింది. నగరంలోని హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యమని ప్రకటించింది. మొత్తంగా ఆయా ప్రాంతాలను ఖాళీ చేయాలని ఉదయమే ప్రజలను హెచ్చరించిన ఆర్మీ అనంతరం విచ్చలవిడిగా దాడులకు దిగింది. దక్షిణ లెబనాన్‌లో పలు పట్టణాలు, గ్రామాలపై ఆర్మీ దాడులు చేస్తున్న నేపథ్యంలో అక్కడి ప్రజలందరూ ఈ పోర్ట్ సిటీకి చేరుకున్నారు. ఇప్పుడు ఇక్కడ కూడా దాడులు మొదలవడంతో వారికి దిక్కుతోచని పరిస్థితులు ఏర్పడ్డాయి. దాడి చేసే సమయం ఆసన్నమవుతోంది. త్వరగా అక్కడ నుండి వెళ్ళిపోవాలంటూ మెగా ఫోన్లు పట్టుకుని హెచ్చరిస్తున్న వీడియో స్థానిక మీడియాలో వైరల్ అవుతోంది. దాదాపు మూడు గంటల తర్వాత యునెస్కోలో స్థానం పొందిన ఆ చారిత్రక నగరం మొత్తాన్ని దట్టమైన పొగ మేఘాలు కమ్మేశాయి. వైమానిక దాడులతో నగరం మధ్య భాగం దద్దరిల్లిపోయింది. పరిస్థితులేమీ బాలేదని, ఇక్కడ మిగిలిన ప్రజలను కూడా వెంటనే ఖాళీ చేయిస్తున్నామని అధికారులు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలతో కళకళలాడే నగరంలో బుధవారం నాటి దాడులకు ముందుగా కేవలం 14,500మాత్రమే మిగిలారు. బీరుట్‌లోని దక్షిణ శివార్లలో కూడా కొత్త దాడులు జరిగాయి. ఈ నెల ఆరంభంలో జరిగిన దాడిలో హిజ్బుల్లా సీనియర్ అధికారి హషెమ్ సఫిద్దినేను హతమార్చినట్లు ఆర్మీ ప్రకటించింది. కాగా హిజ్బుల్లా ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మరోవైపు ఉత్తర గాజాలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. దాడులను ముమ్మరం చేస్తూ, దిగ్బంధాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పరిస్థితులు దిగజారాయని కమల్ అద్వాన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఒకరు వ్యాఖ్యానించారు. ఆ ఆస్పత్రికి సాయాన్ని అందేలా చూడాలని ఐక్యరాజ్య సమితి చేసిన అభ్యర్ధనను ఇజ్రాయిల్ తిరస్కరించింది. వరుస దాడులు, మారుమూల ప్రాంతాలకు చేరే అవకాశాలు లేకపోవడంతో ఉత్తర గాజాలో పోలియో వ్యాక్సినేషన్‌ను వాయిదా వేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. కాగా, బెయిట్ లాహియా ప్రాంతంలో దాడులతో ఒక నివాస భవనం శిధిలాల కుప్పగా మారింది. ఇద్దరు చనిపోయారు. వీధుల్లో ఎక్కడబడితే అక్కడ శవాలు కనిపిస్తున్నాయని, సైనికులు వాటిని తోసుకుంటూ వెళుతున్నారని అక్కడ నుండి పారిపోయి వచ్చిన వారు చెబుతున్నారు. ఉత్తర గాజాలోని జాబాలియా శరణార్ధ శిబిరంలో పరిస్థితులు భయానకంగా వున్నాయి. ఇందుకు సంబంధించి మిలటరీ వైమానిక వీడియోలను విడుదల చేసింది. ఇజ్రాయెల్ హిజ్బుల్లా నాయకుడు హషేమ్ సఫెద్‌ను హతమార్చింది

హిజ్బుల్లా నేత హాషీమ్ సఫెడ్‌ను చంపేశాం: ఇజ్రాయిల్

లెబనాన్ సాయుధ గ్రూప్ హిజ్బుల్లా నాయకుడు హాషీమ్ సఫీద్‌ను చంపేశామని ఇజ్రాయెల్ బుధవారం తెలిపింది. మూడు వారాల క్రితం ఇజ్రాయిల్ హత్య చేసిన హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రుల్లా స్థానాన్ని హాషీమ్ ఫఫీద్ భర్తీ చేయనున్నట్లు వార్తలొస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆయనను కూడా చంపేసింది. హాషీం హిజ్బుల్లా యొక్క సైనిక విభాగాన్ని నియంత్రిస్తున్నాడు. జూన్ 2017లో, ఇజ్రాయెల్ దాడుల నుండి బయటపడిన ఆయనను ఉగ్రవాదిగా అమెరికా ముద్ర వేసింది.

'బుల్డోజర్ న్యాయం'పై కొన్నాళ్ల క్రితం వరకు మీడియాలో ప్రముఖంగా అనేక కథనాలు వచ్చాయి. పాలకుల దౌర్జన్యాలను ఎండగట్టినవి కొన్నైతే, బాధితుల గోడును వెలికితీసినవి మరికొన్ని.. అయినా పాలకుల తీరు మారలేదు. చట్టాలను అతిక్రమించారు. అక్రమ నిర్మాణాల సాకుతో ఎందరో ముస్లిం ఇళ్లను బుల్డోజర్లతో కూల్చేశారు. ఈ అంశంపైనే గత నెలలో సుప్రీంకోర్టు ఓ తీర్పును వెలువరించింది. ప్రజలను ముఖ్యంగా ముస్లింలను ఉద్దేశ పూర్వకంగా వేధించేందుకు వాళ్ల ఆస్తులను ధ్వంసం చేస్తున్న ప్రక్రియపైన స్టే విధించింది. ఏదేని అక్రమ నిర్మాణాలపై మార్గదర్శకాలు ఇచ్చేందుకు కోర్టు సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వాల కక్ష సాధింపు చర్యలు తగవని కూడా పేర్కొంది. అయితే ఈ తీర్పు బాధితులకు సాంత్వన చేకూర్చిందా? అసలు ఈ కథ ఎక్కడ మొదలైంది.. చూద్దాం..

బుల్డోజరు కూల్చిన బతుకులు..

'రెండేళ్ల క్రితం అంటే 2022 మే.. అసోం నాగావ్ జిల్లాలో 39 ఏళ్ల ముస్లిం వ్యాపారి సాఫిఖల్ ఇస్లాంని మద్యం సేవించాడన్న నెపంతో పోలీసులు అరెస్టు చేశారు. మరుసటి రోజు అంటే అతడిని విడుదల చేసిన కొన్ని గంటలకే సాఫిఖల్ చనిపోయాడు. అతని ఒంటిపైన తీవ్ర గాయాలున్నాయి. స్టేషనులో విపరీతంగా కొట్టడం వల్లే అతడు మరణించాడని ఆవేశంలో ఉన్న కుటుంబ సభ్యులు, స్థానికులు ఆ పోలీసుస్టేషనును ముట్టడించి, ఆందోళన చేశారు. ఆ ఆందోళన అదుపు తప్పి పోలీస్ స్టేషన్‌కు నిప్పంటునుకునేలా దారి తీసింది. ఆ తరువాతి రోజే ఆందోళనలో పాల్గొన్న వారి ఇళ్లన్నీ బుల్డోజర్లతో కూల్చేశారు. ఇదీ 'బుల్డోజరు న్యాయం'కి ఆజ్యం పోసిన సంఘటన. ఆ తరువాత భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏదేని నెపంతో సరైన కారణాలు లేకుండానే ముస్లిం ఇళ్లను వరుసగా ధ్వంసం చేస్తూ వచ్చారు. దీనిపైనే కోర్టు పై తీర్పు చెప్పింది.

ఇప్పుడు నాగోవ్ జిల్లాలో జరిగిన పరిస్థితులను చూద్దాం. మేలో సంఘటన జరిగితే నవంబరులోనే గౌహతి హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని చీవాట్లు వేస్తూ బాధితులకు తక్షణ పరిహారం కింద రూ.32.5 లక్షలు చెల్లించాలని చెప్పింది. అయితే సంఘటనకు మూలమైన సాఫిఖల్ కుటుంబం పరిస్థితులు ఈ రెండేళ్లలో ఎవరూ ఊహించనివిధంగా తలకిందులయ్యాయి. పెద్దలందరూ జైల్లో మగ్గిపోతుంటే పిల్లలు తలోదారి అయ్యారు.

సాఫిఖల్ కుటుంబం..

సాఫిఖల్‌ని సమాధిచేసిన గంటల వ్యవధిలోనే అతని భార్య రసీదా ఖాటూన్, 8వ తరగతి చదువుతున్న అతని పెద్ద కూతురుని పోలీసులు అరెస్టుచేశారు. వారితో పాటు దాడిలో పాల్గొన్న వారందరిపై ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' బనాయించారు. నాటి భయంకర రోజులను గుర్తు చేసుకున్న రసీదా ఇలా చెబుతోంది. 'అధికారులు మా ఇళ్లు ధ్వంసం చేసినట్లుగానే మా జీవితాలు కూడా కుప్పకూలిపోయాయి. 13 నెలలపాటు నా రెండేళ్ల కొడుకుతో నేను జైల్లో గడిపాను. ఐదునెలలపాటు నా ముగ్గురు కూతుళ్లు పునరావాస శిబిరాల్లో తలదాచుకున్నారు. ఆ తరువాత నా బిడ్డలు జైలు నుండి బయటికి వచ్చినా అక్కడ మా ఇల్లు లేదు. నేను లేను. వాళ్ల నాన్న రాడు.. ఈ పరిస్థితుల్లో పిల్లలు చుట్టుపక్కల వాళ్ల ఇళ్లల్లో తలదాచుకున్నారు. నెలలతరబడి ఒక్కో ఊరు మారుతూ బంధువుల ఇళ్లకి వెళ్లారు' అని కన్నీటిపర్యంతమౌతూ చెప్పింది.

పిల్లలు యాచిస్తున్నారు..

రసీదాని గతేడాది జూన్‌లో విడుదల చేశారు. గ్రామస్తులు ఇచ్చిన చందాలతో వెదురు తడికెలతో ఓ తాత్కాలిక ఇంటిని నిర్మించుకుని పిల్లలను పెట్టుకుని జీవిస్తోంది. కుటుంబానికి ఆదాయ వనరైన సాఫీఖల్ మరణంతో పూట గడవడం లేదు. పిల్లలకు ఇంత తిండి పెట్టేందుకు ఇళ్లల్లో అంట్లు తోమే పనికి వెళుతోంది. బాధకరమైన విషయమేమంటే 12, 13 ఏళ్ల వారైన తన ఇద్దరు చిన్న కూతుళ్లు రెండుపూటలా తినడానికి తిండి లేక మార్కెట్లలో, ఇళ్ల వద్ద యాచిస్తున్నారు. ఈ పరిస్థితిపైనే రసీదా ఎంతో ఉద్వేగంగా మాట్లాడుతోంది.

'ఆ రోజు పోలీస్ స్టేషను తగలబెట్టడం తప్పే.. అయితే వాళ్లు నా భర్తని చంపేశారు. మా ఇళ్లని కూల్చేశారు. చదువుకుంటున్న నా బిడ్డని అరెస్టు చేశారు. నాపై తీవ్రవాద చట్టాలు మోపారు. ఇవన్నీ తప్పు కాదా! నా భర్త చట్టాన్ని అతిక్రమిస్తే అతన్ని శిక్షించాలి. అప్పటికే నేను బెయిల్ కోసం కోర్టును కూడా ఆశ్రయించాను. అయితే ఇంతలోనే అతన్ని కొట్టి చంపేశారు' అని వాపోతున్న రసీదా ఎంతోమంది బాధితుల గొంతుక.

ఈ ఏడాది మేలో హైకోర్టు ఆదేశాల మేరకు ఇంటి పునర్నిర్మాణం కోసం రసీదాకి రూ.2.5 లక్షల పరిహారం అందజేశారు. ఆ డబ్బు ఇంటి చుట్టూ ప్రహరిగోడకే సరిపోయింది. దీనిపై ఆమె మాట్లాడుతూ.. 'వాళ్లు కోటి రూపాయలు ఇచ్చినా నా బాధను తీర్చలేరు. నా భర్త చనిపోయాడు. నా పిల్లలు భవిష్యత్తు కోల్పోయారు' అంటూ రోదిస్తోంది. రసీదా పెద్ద కూతురు, సబీనా తన కుటుంబం ఈ పరిస్థితికి రావడంపై తీవ్రంగా కలతచెందుతోంది. 'తమలాంటి పేదలు, బలహీనులకు కోర్టులే రక్షణ కల్పించాలి. నాగావ్, సోనాపూర్, డింగ్‌లో వరుసగా ఈ తరహా ఘటనలు జరిగాయి. వారందరికీ న్యాయం జరగాలి. ఈ ప్రభుత్వం వచ్చాక మాలాంటి వారిపై అన్యాయం పెరిగిపోయింది' అంటోంది.

మా బిడ్డలు శిక్ష అనుభవిస్తున్నారు..

పోలీస్‌స్టేషను దాడి కేసులో అరెస్టయిన

అర్సన్‌రెహమాన్‌ది మరో కథ. రూపాయి రూపాయి కూడబెట్టి 30 ఏళ్ల క్రితం కట్టుకున్న అతని ఇంటిని బుల్డోజరుతో నేలమట్టం చేశారు. ఏడాది పాటు భార్యాభర్తలని జైల్లో ఉంచారు. ఈ సమయంలో వాళ్ల ఐదుగురు కూతుళ్లు ఒంటరిగా కాలం గడిపారు. 'మేము నేరానికి పాల్పడితే మా బిడ్డలు శిక్ష అనుభవించారు. జైలు నుండి బయటికి వచ్చాక ఇంటిని తిరిగి నిర్మించేందుకు ప్రభుత్వం ఇచ్చిన పరిహారం ఏమాత్రం సరిపోలేదు. దీనిపైనే రెహమాన్ మాట్లాడుతూ 'తప్పుడు కేసుల్లో మమ్మల్ని ఇరికిస్తున్నారు. ముస్లింలే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇళ్లని కూల్చడం ద్వారా అన్ని న్యాయాలను తుడిచిపెట్టినట్లైంది. బాధ్యులను శిక్షించడం ద్వారా సుప్రీంకోర్టు ఒక ఉదాహరణగా నిలవాలి' అంటున్నాడు.

నేను చదివిన చిన్న పుస్తకం



హాయ్ ఫ్రెండ్స్,

నేను మా స్కూలు లైబ్రరీలో ఓ పుస్తకం చదివాను. అది 'మంచి పుస్తకం' వారు ప్రచురించారు. 'అజంతా అపార్ట్మెంట్స్' అనే ఆ పుస్తకంలో 'మంచి స్నేహితుల' కథ ఉంది. అందులో గణేష్ అజంతా అపార్ట్మెంట్స్‌లో చివరి అంతస్తులో ఉంటాడు. సాయి కూడా చివరి అంతస్తులో ఉంటాడు. అదే అపార్ట్‌మెంట్లో టామీ అనే ఆంటీ మొదటి అంతస్తులో ఉంటుంది. ఆమెకు చిన్న పూల తోట ఉంది. ఆమె దానికి రోజూ నీళ్లు పోస్తుంది. ఆ తోట అంటే ఆంటీకి చాలా ఇష్టం. ఒక రోజు గణేష్, సాయి తోటలో ఆడుకుంటారు. అప్పుడే అక్కడికి మేకలు వస్తాయి. తోటంతా పాడవుతుంది. అది చూసిన ఆంటీ 'ముందు బయటకు వెళ్ళండి' అని గణేష్‌ని, సాయిని అరిచింది. గణేష్, సాయి ఆ ఆంటీకి సారీ చెప్పి పైకి వెళ్ళిపోయారు. అయితే ఆ తరువాత కథ చివరికి వచ్చేసరికి ఆ ఆంటీకి వారిద్దరూ మంచి స్నేహితులవుతారు. నాకు భలే అనిపించింది. ఇలాంటి కథలు పుస్తకాలు ఎన్నో మా లైబ్రరీలో ఉన్నాయి.

- ఎం. ప్రశాంత్ రెడ్డి.
9వ తరగతి, అరవింద హై స్కూల్, కుంచనపల్లి.

అన్నీ ఇచ్చేవే

అమ్మ ఏమి చెప్పింది?
బుద్ధిగా ఉండి బాగా
చదువుకోమని సలహా
ఇచ్చింది
సెల్ఫోను ఎక్కువ
చూడొద్దంది
చెట్టు ఏమి ఇచ్చింది?
తియ్యని పండు ఇచ్చింది?
పండు ఏమి ఇచ్చింది?
పోషకాలు బోలెడు ఇచ్చింది
బడి ఏమి ఇచ్చింది?
చక్కని చదువులు ఇచ్చింది
పుస్తకం ఏమి ఇచ్చింది?
బోలెడు కథలు పొడుపు కథలు
గమ్మత్తు గణితం ఇచ్చి
చదువుకోమంది
తెలివి పెంచుకోమంది!

- కంచనపల్లి వేంకట కష్ణారావు,
93486 11445. హైదరాబాద్

నేను గీసిన బొమ్మ

డి. తేజశ్రీ,
6వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారెడ్డిపేట,సిద్ధిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ:
chinnaarips@gmail.com

'ది రాజా సాబ్' స్పెషల్ మోషన్ పోస్టర్ విడుదల

ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కించిన చిత్రం 'ది రాజాసాబ్'. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటించారు. హీరో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా నుంచి వీడియోతో కూడిన స్పెషల్ మోషన్ పోస్టర్‌ను మేకర్లు విడుదల చేశారు. అందులో సింహాసనంపై కూర్చొని చేతిలో సిగార్ పట్టుకుని మహరాజులా కూర్చున్నాడు. మొత్తంగా ఈ సినిమాలో ప్రభాస్‌ని ఓ డిఫరెంట్ లుక్‌లో చూపించబోతున్నట్లుగా పోస్టర్ ద్వారా మారుతి చెప్పేశారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని రొమాంటిక్ జానర్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతోపాటు తమిళ, కన్నడ, హిందీలో విడుదల చేయనున్నట్లు మేకర్లు ప్రకటించారు.

నవంబరు నెలాఖరు నుంచి 'ఆర్‌సి-16'

బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్, జాన్వీకపూర్ జంటగా తెరకెక్కుతోన్న సినిమా 'ఆర్‌సి-16'. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి సంబంధించి కీలకమైన అప్ డేట్ ఒకటి బయటికి వచ్చింది. ఈ సినిమా నవంబర్ నెలాఖరు నుంచి సెట్ మీదకు వెళ్తోంది. కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఫస్ట్ షెడ్యూల్‌ను ముందుగా కర్ణాటక లోని మైసూరులో ప్లాన్ చేసారు. అక్కడ దాదాపు 15 రోజులు పాటు షూట్ చేయనున్నారు. ఆ తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీలో కొంత భాగం చిత్రీకరించనున్నారు. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68